పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 24 | శుక్రవారం 24-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# సమ్మెలో విషాదం

## వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**ఒంటిపై పెట్రోల్ పోసుకుని**
**నిప్పంటించుకున్న శంకర్‌గౌడ్**
**పరిస్థితి విషమం.. కార్మికుల్లో తీవ్ర ఆందోళన**
**రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు కొనసాగిన సమ్మె**
**పోలీస్ భద్రత మధ్య 45శాతం బస్సులు రోడ్లపైకి..**
**తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకాలు**
**సమ్మెపై మంత్రివర్గ సమావేశంలో చర్చ**
**కార్మిక సంఘం నేతలను చర్చలకు పిలిచిన ప్రభుత్వం**
**నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో సమావేశం**
**రోజుకో తరహాలో నిరసన కార్యక్రమాలు: ఆర్టీసీ జేఏసీ**

హైద్రాబాద్, ఏప్రిల్ 23 :మీడియా టుడే
ఆర్టీసీ కార్మికుల సమ్మెలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్‌గౌడ్ ఆత్మహత్యాయత్నం చేశారు. బస్‌స్టేషన్‌లోనే ఒంటిపై పెట్రోలు పోసుకుని, నిప్పంటించుకున్నారు. ప్రయాణికులు, కార్మికులు వెంటనే మంటలు ఆర్పి ఆస్పత్రికి తరలించారు. శంకర్‌గౌడ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నల్లగొండ, ఖమ్మంలలో మరో ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లు కూడా ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ వరుస పరిణామాలతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. మరోవైపు సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగింది. తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లను నియమించడం, పోలీసులతో భద్రత ఏర్పాటు చేయడంతో గురువారం 45శాతం వరకు బస్సులు నడిచాయి. కాగా, రెండో రోజు సమ్మెలో ఊహించని పరిణామాలు చోటు చేసుకోవడంతో సమ్మె తదుపరి కార్యరూపం ఎలా ఉంటుందోననే అంశంపై నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్టు సమాచారం. బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేటు వాహనాల దోపిడీ కొనసాగింది. రెండింతలకుపైగానే చార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ఆందోళన..**
రాష్ట్రవ్యాప్తంగా గురువారం కూడా ఆర్టీసీ జేఏసీ సమ్మె కొనసాగింది. కార్మికులు విధులు బహిష్కరించి డిపోల ముందు, బస్‌స్టేషన్లలో నిరసన ప్రదర్శనలు, నిరాహార దీక్షలు నిర్వహించారు. బస్సులు బయటికి రాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకున్నాయి. పలుచోట్ల సమ్మెలో పాల్గొంటున్న ఆర్టీసీ కార్మికులకు టెంట్లు, సామగ్రి సరఫరా చేయవద్దంటూ స్థానిక పోలీస్ స్టేషన్ల నుంచి టెంట్‌హౌస్‌ల నిర్వాహకులకు ఆదేశాలు వెళ్లాయి. పలుచోట్ల వేసిన టెంట్లను కూడా తొలగించారు. దీనితో ఆర్టీసీ కార్మికులు ఎండలోనే ఆందోళనలు కొనసాగించారు. తమ సమ్మెకు అడ్డుపడొద్దని కోరుతూ కొన్నిచోట్ల కార్మికులు పోలీసు అధికారుల కాళ్లు పట్టుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఒక తాత్కాలిక డ్రైవర్ బస్సును డిపో నుంచి బయటికి తీస్తుండగా.. ఇద్దరు మహిళా కండక్టర్లు మంజుల, సునీత బస్సుపై కారం చల్లారు. దీనిపై డిపో మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**45శాతం బస్సులు రోడ్లపైకి!**
ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ముమ్మరం చేశాయి. డిపోలు, బస్టాండ్ల వద్ద పోలీసులను మోహరించారు. బస్సుల్లోనూ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించారు. ఈ క్రమంలో గురువారం సుమారు 45శాతం బస్సులు రోడ్డెక్కాయని అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు 98శాతం, అద్దె బస్సులు 95శాతం, ఆర్టీసీ బస్సులు 15శాతం నడిచాయని తెలిపారు. నారాయణపేట్, సిద్దిపేటలలో మాత్రం బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఇక సమ్మె కొనసాగుతున్న విషయం తెలిసిన జనం చాలా వరకు ప్రయాణాలు మానుకున్నారు. అత్యవసరమైన వారు, ముందే ఇతర ప్రాంతాలకు వెళ్లి చిక్కుకున్నవారు మాత్రం బస్టాండ్లకు వచ్చారు. దీంతో ప్రధాన బస్టాండ్లు బోసిపోయి కనిపించాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో బస్సుల్లో కండక్టర్లు లేకపోవడంతో మహిళలతోపాటు పురుషులూ ఉచితంగానే ప్రయాణించారు.

# పోటెత్తిన బెంగాలీలు!

**తొలిదశలో 91.78 శాతం పోలింగ్**
**రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం**



**కోల్‌కతా, ఏప్రిల్ 23: మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు పోటెత్తారు. గురువారం జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 91.78శాతం పోలింగ్ నమోదైంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఆ రాష్ట్రంలో ఇంత భారీస్థాయిలో పోలింగ్ శాతం నమోదు కావటం ఇదే ప్రథమం. మొత్తం 294 శాసనసభ నియోజకవర్గాలకుగాను తొలిదశలో 152 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. 16 జిల్లాల పరిధిలో జరిగిన ఎన్నికలకు ఓటర్లు తండోపతండాలుగా తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ రికార్డు స్థాయి పోలింగ్ తమకు అనుకూల సంకేతమని, వరుసగా నాలుగోసారి అధికారం తమదేనని తృణమూల్ కాంగ్రెస్ అధినాయకులు, సీఎం మమ తా బెనర్జీ ప్రకటించగా.. రాష్ట్రంలో ఈసారి మార్పు తథ్యమని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తృణమూల్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దక్షిణ్ దినాజ్‌పూర్ అనే నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిపై తృణమూల్ కా ర్యకర్తలు దాడికి పాల్పడ్డారు. రాష్ట్రంలో నూతన రాజకీయ శక్తిగా ఎన్నికల బరిలోకి దిగిన హుమాయూన్ కబీర్ సారథ్యంలోని 'ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ', తృణమూల్ కార్యకర్తల మధ్య ముర్షీదాబాద్ జిల్లాలోని నవోడా నియోజకవర్గంలో ఘర్షణలు జరిగాయి. నవోడాలో ఓ పోలింగ్‌బూత్‌లో ఓటు వేయటానికి వచ్చిన హుమాయూన్ కబీర్‌కు వ్యతిరేకంగా తృణమూల్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ 'బీజేపీ ఏజెంట్ గో బ్యాక్' అని నినాదాలు చేయటంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. కబీర్ అనుచరులు, కార్యకర్తలు, తృణమూల్ శ్రేణులు పరస్పరం భౌతికదాడులకు దిగాయి. అధికారులు తక్షణం స్పం దించి.. భారీ ఎత్తున పోలీసులను, కేంద్ర బలగాలను మోహరించారు. లాఠీచార్జి చేసి బలగాలు పరిస్థితులను అదుపులోకి తెచ్చాయి. కాగా, మమతా బెనర్జీ తమ పార్టీ అభ్యర్థులను డబ్బులతో కొనుగోలు చేసి 27 నియోజకవర్గాల్లో బరిలోంచి తప్పించారని హు మాయూన్ కబీఆర్ ఆరోపించారు. పోలింగ్ సరళిని మమత, అభిషేక్ బెనర్జీ తదితర తృణమూల్ నేత లు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ శ్రేణులకు దిశానిర్దేశం చేయగా.. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్టీ నేతలతో కలిసి ఎప్పటికప్పుడు సమీక్షించారు. బీజేపీకి పట్టున్న ఉత్తర బెంగాల్ మీద ప్రధానంగా దృష్టి పెట్టారు. కాగా, కొన్ని పోలింగ్‌బూత్‌లలోని ఈవీఎం యంత్రాలలో సాంకేతిక సమస్యలు తలెత్తటంతో.. పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావటం, మధ్యలో కొద్దిసేపు నిలిచిపోవటం వంటి ఘటనలు జరిగాయి. పింగ్ల అనే నియోజకవర్గంలోని ఓ బూత్‌లో ఎన్నికల సిబ్బంది అందరూ మధ్యాహ్న భోజనానికి బయటకు వెళ్లిపోవటం, బూత్‌లో ఎవరూ లేకపోవటం వివాదం రేపింది.

# దర్యాప్తు చేయాల్సిందే

**కాళేశ్వరంపై సీబీఐ డైరెక్టర్‌ను కలవనున్న ముఖ్యమంత్రి రేవంత్**
**సీబీఐ విచారణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయం**
**కేసీఆర్, హరీశ్‌లను నిర్దోషులని హైకోర్టు చెప్పలేదు**
**నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 23 మీడియా టుడే
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై వెంటనే దర్యాప్తు ప్రారంభించేలా సీబీఐపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సీబీఐ డైరెక్టర్‌ను కలవాలని నిర్ణయించారు. ఈ నెల 27న పలువురు మంత్రులతో కలిసి ఆయన ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. సీఎం అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు సాగిన భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరంపై విచారణ కోసం ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయటాన్ని హైకోర్టు తప్పుబట్టలేదని రాష్ట్ర మంత్రివర్గం అభిప్రాయపడింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు కొట్టివేయలేదని, పిటిషనర్లకు నోటీసులు ఇవ్వలేదనే సాంకేతిక కారణాల ఆధారంగా మాత్రమే బుధవారం తీర్పునిచ్చిందని పేర్కొంది. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని అభిప్రాయపడింది. ముఖ్యంగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై మంత్రులు చర్చలు జరిపారు. సమావేశ నిర్ణయాలను మంత్రులు




ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డిలు మీడియాకు వెల్లడించారు. హైకోర్టు తీర్పును అధ్యయనం చేసి, న్యాయ నిపుణులతో చర్చించి, తదుపరి చర్యలను ప్రభుత్వానికి సూచించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఉపసంఘంలో తనతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఉంటారని వెల్లడించారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తునకు ప్రభుత్వం జీఓ జారీ చేసి 9 నెలలైనా ఇంకా దర్యాప్తు ప్రారంభం కాలేదని విమర్శించారు. హైకోర్టు తీర్పు సీబీఐ దర్యాప్తునకు ఎలాంటి అడ్డంకి కాదని న్యాయ నిపుణులు తెలిపినట్లు చెప్పారు.

# పెట్టుబడుల పండగ


**ఉత్తరాంధ్రకు వెల్లువలా వస్తున్నాయి: సీఎం**
**గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు రాష్ట్రాభివృద్ధికి దోహదం: చంద్రబాబు**
**అనకాపల్లి జిల్లాలో 5,400 కోట్లతో పవర్ ప్రాజెక్టులకు భూమి పూజ**
**5.9 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం**
**అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయం**
**అధికారంలోకి వస్తే పెట్టుబడిదారులను తరిమేస్తామనేవారు రాష్ట్రానికి వద్దు: బాబు**

అనకాపల్లి/రాంబిల్లి, ఏప్రిల్ 23 మీడియా టుడే
రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రకు పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, ప్రతిరోజూ పెట్టుబడుల పండగేనని అన్నారు. గురువారం రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రూ.5400 కోట్లతో ఏర్పాటు చేయనున్న సోలార్ ఇన్‌గాట్-వేఫర్ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ ప్రాజెక్టు పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జడ్.చింతువ పంచాయతీ గజిరెడ్డిపాలెం(ఏపీఐఐసీ ఫేజ్-2 సెజ్) గ్రామంలో నెలకొల్పను న్నారు. సంస్థ ఏర్పాటు చేసిన బ్లూప్రింట్, ప్లాంటు నమూనాను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. రూ.4200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇన్‌గాట్-వేఫర్ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుతో రాంబిల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతం యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబ డులను ఆకర్షించే జిల్లాల్లో అనకాపల్లి భవిష్యత్తులో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పన్ ఇండియా స్టీల్‌ప్లాంటుకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న రంగారెడ్డి 25 ఏళ్ల తర్వాత దేశంలోనే అత్యంత ధనికమైన జిల్లాగా




మారిందని, అదే తరహా లో అనకాపల్లి జిల్లా కూడా అభివృద్ధి చెందనుందని అన్నారు.

**గ్రీన్ ఎనర్జీలో భారీ పెట్టుబడులు**
"2019-24లో నిర్వహణ లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు. దీనివల్ల ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం పడింది. గత ప్రభుత్వం పెంచిన కరెంటు ట్రూఅ?పను ట్రూడౌన్ చార్జీలుగా యూనిట్‌పై 13 పైసలు తగ్గించాం. ఆ మొత్తం రూ.4498 కోట్ల మేర ఉంటుంది. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం. 90 గిగావాట్ల మేర ప్రాజెక్టులు ఇప్పటికే ప్రతిపాదనల దశలో ఉన్నాయి. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ నుంచి రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో గ్రీన్ ఈవీ వాహనాల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్‌టీసీ ద్వారా 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఐదు వేల ఈవీ చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం' అని అన్నారు. ఈ తేడాను ప్రజలు గమనించాలి (బాక్స్‌లో) "వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి హత్య జరిగింది. డబ్బు, ఆస్తుల కోసం సొంత మనుషులనే హతమార్చే సంస్కృతి ప్రమాదకరం. ఇలాంటి అరాచక శక్తులపై ప్రభుత్వం నిరంతరం నిఘా కొనసాగిస్తుంది. కాకినాడలో ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్‌ను అతి ఘోరంగా చంపి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు. ఇప్పుడు సాక్షులను బెదిరిస్తున్నారు. అటువంటి రాజకీయాలు చేసే నాయకులతో సమాజానికి ముప్పు తప్పదు. ఫ్లెక్సీలకు జంతుబలులు ఇచ్చి అభద్రతా భావాన్ని సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం." అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారు.



# హోర్ముజ్‌లో ఇరాన్ బోట్ల దండు

**నౌకా విధ్వంసక ఆయుధాలతో రహస్య మోహరింపు..**
**ఉపగ్రహ చిత్రాల ద్వారా గుర్తింపు**

వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 23: **మీడియా టుడే**
అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధిపై పట్టు కోసం ఆ రెండు దేశాల నౌకాదళాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఆ మార్గంలో వెళ్తున్న వాణిజ్య నౌకలపై ఇరాన్ నేవీ దాడులు చేస్తుండగా, ఇరాన్ పోర్టులను అమెరికా నేవీ దిగ్బంధించింది. అయితే, ఇరాన్ నౌకాదళాన్ని పూర్తిగా నాశనం చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. హోర్ముజ్‌లో ఇరాన్ భారీగా చిన్న బోట్లను మోహరించినట్లు తాజాగా తీసిన ఉపగ్రహ చిత్రాల్లో బయటపడింది. నౌకా విధ్వంసక ఆయుధాలు, స్వల్ప శ్రేణి క్షిపణులు అమర్చిన స్పీడ్ బోట్లను ఇరాన్ నౌకాదళం హోర్ముజ్ జలసంధిలోని ఉత్తర భాగంలో రహస్యంగా మోహరించినట్లు ఓపెన్ సోర్స్ పరిశోధకుడు మెహదీ హెచ్ గురువారం తెలిపారు. దాదాపు 33 బోట్లు దాడులకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. సెంటినెల్-2 ఉపగ్రహం ద్వారా తీసిన చిత్రాల ఆధారంగా ఈ విషయాన్ని తెలిపారు. ఈ బోట్లను మోహరించేందుకు పెద్దపెద్ద నౌకాశ్రయాలు అవసరం ఉండదు. సముద్రంలో ఇవి శత్రువుపై మెరుపు వేగంతో దాడులు చేసి మాయమైపోతాయి. ఇలాంటి బోట్లు ఇరాన్ వద్ద భారీగా ఉన్నట్లు భావిస్తున్నారు. వీటిని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నిర్వహిస్తోంది. కాగా, హోర్ముజ్ జలసంధిలో తాము తొలిసారి ఓ వాణిజ్య నౌక నుంచి టోల్ వసూలు చేసినట్లు పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ హమీద్ రెజా గురువారం ప్రకటించారు. ఆ డబ్బును తమ సెంట్రల్ బ్యాంకు ఖాతాలో జమచేశామని, దానిని ఇరాన్ పునర్నిర్మాణం కోసం వినియోగిస్తామని ఆయన ట్వీట్ చేశారు.

# కేంద్ర ఉద్యోగులకు సరికొత్త జీవిత బీమా

## వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: మీడియా టుడే
కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్రంలోని వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వోద్యోగులకు ఆర్థిక భద్రత, బ్యాంకింగ్ సౌకర్యాలను అందించేందుకు... 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్' పేరిట కొత్త పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దీని ద్వారా ఇన్సూరెన్స్ సవలు, బ్యాంకుల ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు అందుతాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీరో బ్యాలెన్స్ వేతన ఖాతా సౌకర్యం, ఉచితంగా ఆర్టీజీఎస్, యూపీఐ, నెఫ్ట్ ద్వారా చెల్లింపులు, తక్కువ వడ్డీ రేట్లకే గృహ, విద్య, వాహన, వ్యక్తిగత రుణ సౌకర్యం, లోన్ ప్రాసెసింగ్‌లలో అదనపు చార్జీలపై మినహాయింపు, రూ.1.5 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. విమాన ప్రమాదాలు జరిగితే రూ.2 కోట్ల వరకు బీమా, ప్రమాదాల్లో శాశ్వత, పాక్షిక వైకల్యం కలిగితే రూ.1.5 కోట్ల వరకు బీమా, రూ.20 లక్షల వరకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని అన్నారు.

## వసతిగృహ విద్యార్థులకు వేసవి సెలవులలో

# జాగ్రత్తలు సూచించిన సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి




**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 23**

చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహ విద్యార్థులందరు గురువారం ఉదయం బడికి వెళ్లి ప్రగతి పత్రాలు అందుకున్నారు.హాస్టల్ విద్యార్థులందరు మంచి మార్కులతో నూటికి నూరు శాతం విజయం సాధించినందుకు వారిని ఆశీర్వదించి ,అభినందించారు .కేవలం ఇంతటితోనే చదువు ఆపకుండా భవిష్యత్తులో కూడా కొనసాగించాలని సూచించారు.ఈ సెలవులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలో తిరగకుండా ఇంటి దగ్గరే ఉండాలి.పెద్దల తోడు లేకుండా బావులు,వాగులు ,చెరువుల దగ్గరికి వెళ్ళవద్దు.మధ్య మధ్యలో నీళ్ళు,నిమ్మ రసం,కొబ్బరి నీళ్ల తాగండి.శితల పానియాల జోలికి అస్సలు వెళ్లొద్దు.ఏదయినా అత్యవసర పనిమీద ఎండలో బైటికి వెళ్ళవలసి వస్తే టోపీ ధరించండి.లేదా గొడుగు తీసుకెళ్ళశీడి.సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించండి.సెల్ ఫోన్,టి.వి లజోలికి వెళ్లకుండా మంచి కథల పుస్తకాలు,నీతిని బోదించే కథలు చదవండి.డ్రాయింగ్,పెయింటింగ్ లాంటి కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నించండి.వచ్చే విద్యా సంవత్సరం చదవబోయే తరగతి కి సంబందించిన పుస్తకాలు సేకరించి చదవండి.తల్లితండ్రులకు పనులలో చేతనైన సహాయం చేస్తూ,కుటుంబ సభ్యులతో అనందంగా గడపండి అన్నారు.అనంతరం సంక్షేమ వారోత్సవాలలో బాగంగా పేరెంట్స్ కమిటీతో సమావేశమై మీ పిల్లల చదువు ఇంతటితో ఆపకుండా చదివించండి.వాళ్ళ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి.పిల్లలను కూలి పనులకు పంపవద్దు.చదువే మన లక్ష్యం కావాలి అన్నారు.అనంతరం హాస్టల్ విద్యార్థుల మరియు హాస్టల్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడవడానికి ఏయే చర్యలు తీసుకోవాలో పేరెంట్స్ సూచించారు.ఈ కార్యక్రమశీలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,విద్యార్థులు,వారి తల్లితండ్రులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

**నడిగూడెం ,ఏప్రిల్ 23 (మీడియా టుడే):**

చట్టసభల్లో మహిళలకు మూడవవంతు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని పాలకులు భావిస్తున్నప్పటికీ అట్టి రిజర్వేషన్లలో బీసీ మహిళలు కూడా సబ్ కోటా ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి కోదాడ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మండవ నాగమణి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆమె సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్ర లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో 2023 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని ఇప్పుడు బిజెపి ఎందుకు డ్రామాలు ఆడుతుందని ఇండియా కూటమితో సహా ప్రతి పక్ష పార్టీలన్నీ ఆమోదం తెలపడంతో ఈ బిల్లు ప్రక్రియ పూర్తయిందని పాలకులకు చిత్తశుద్ధి ఉంటే 543 పార్లమెంటు స్థానాలలో మహిళలకు 33% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని,,,, కానీ 2034 వరకు ఈ చట్టం వర్తించకుండా పాలకులు మోకాలడ్డు తున్నారని, డీ లిమిటేషన్ ప్రక్రియలు అడ్డుపెట్టి నాటకాలు



ఆడుతున్నారని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని తద్వారా మహిళలు కూడా న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ జరిగి తక్కువ జనాభా ఉన్నందున తక్కువ స్థానాలు కేటాయించి దక్షిణ భారత్ లో బిజెపికి బలం లేకపోవడంతో కేవలం ఉత్తరాది ఓటర్లతో మళ్ళీ అధికారంలోకిరావాలి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతోందని అందరికీ అర్థం కావడం వల్లనే మొన్న జరిగిన డిలిమిటేషన్ బిల్లు మహిళా బిల్లు వీగిపోయాయని ఇది ప్రతిపక్షాల మరియు ప్రజా విజయమని ఆమె అన్నారు

# ఆర్టీసీ కార్మికులు శాంతియుత వాతావరణంలో సమ్మె నిర్వహించుకోవాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు**

**-పోలీస్ కమిషనర్ వెల్లడి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**

కరీంనగర్‌లో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టాన్ని కాపాడటం పోలీస్ శాఖకు ప్రధాన ప్రాధాన్యతగా ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీఅది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించు కోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పేర్కొన్న ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి:సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, అలాగే ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి స్థాయిలో పోలీస్ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.బస్సుల రాకపోకలు, డిపో ప్రాంతాలు,ముఖ్య కూడళ్లు, మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా,ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా,అధికారులపై దాడులకు పాల్పడినా, అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం,వదంతులు వ్యాప్తి చేసిన వారిపైనా పర్యవేక్షణ కొనసాగుతోందని , అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవం పాటిస్తూ,ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.శాంతి భద్రతల విఘాతం కలగకుండా సమ్మె నిర్వహించుకోవాలని ఎక్కడనైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేటట్లు చర్యలు చేపడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు మరియు వారి ఉద్యోగం పరంగా శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారన్నారు కరీంనగర్ ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా, ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లను బెదిరింపులకు గురిచేసినా వెంటనే కరీంనగర్ పోలీసు స్పెషల్ బ్రాంచి కంట్రోల్ రూమ్ నంబర్ 8712670713 కు కాల్స్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## గిరిజన సేవలకు గుర్తింపుగా

# ఐటిడీఏ పీఓకు ఘన సన్మానం


## "ఆదివాసి వికాస్ రత్న" బిరుదుతో ఐటిడీఏ పీఓకు గౌరవం



**భద్రాచలం,ఏప్రిల్23(మీడియా టుడే):**

గిరిజనుల సంక్షేమం కోసం విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి, కోయ భాష అభ్యాసం వంటి రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌కు "ఆదివాసి వికాస్ రత్న" బిరుదు లభించడంపై భద్రాచలం బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ అందించిన గౌరవానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఐటిడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని పీఓను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ, పీఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గిరిజన సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపక వర్క్‌బుక్ ప్రవేశపెట్టడం, ప్రాథమిక స్థాయిలో కెరీర్ గైడెన్స్, క్రీడాకారులకు ఆధునిక పరికరాల అందజేత వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. గిరిజన సంస్కృతి పరిరక్షణకు మ్యూజియం ఏర్పాటు చేయడంతో పాటు, మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులు, గిరిజన రైతుల ఆర్గానిక్ పంటలు, అటవీ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేలా భద్రగిరి మార్ట్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కృషి వల్ల గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతోందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, కోశాధికారి రాము, సీనియర్ న్యాయవాదులు ప్రసాద్, మంత్రి ప్రగడ గణపతి, పలివెల నరసింహారావు, పడిశిరి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, రవి, నరసింహమూర్తి, సురేష్ కుమార్, నరేష్, రవితేజ, రామ్మోహన్రావు, సంధ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి సంచలన ట్వీట్




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 23:**

కాంగ్రెస్ అయినా బీఆర్ఎస్ అయినా బీజేపీ అయినా రాష్ట్రంలో అయినా కేంద్రంలో అయినా అపోజిషన్ లో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ఎవరు మాట్లాడినా తప్పే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం,డిమాండ్ చేయడం ప్రతిపక్షం నుండి తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు వాటిని విస్మరించడం,ఇది ఏ పార్టీ చేసినా తప్పే..

ఇట్లుజగ్గారెడ్డి

# వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన



**నడిగూడెం, ఏప్రిల్ 23 (మీడియా టుడే):**

నడిగూడెం శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం లక్ష మల్లెలతో పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయమే పంచామృతాలతో బాబావారికి అభిషేకం నిర్వహించారు అనంతరం లక్ష మల్లెపూలతో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులు లక్షమల్ల పుష్పార్చన కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్నారు సిరిపురం సర్పంచ్ వెంబటి రామారావు మణి మందిర పూజారి రాజశేఖర్ శర్మ సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం.వి .రామారావు మహేష్ అప్పారావు మోహన్ రావు సూర్యప్రకాశరావు దయాకర్ చిల్లంచర్ల సత్యనారాయణ దివ్వెల శ్రీనివాస్ బోనగిరి ఉపేందర్ కృష్ణమూర్తి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్షమల్లెపూలల కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్న కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులకు అదేవిధంగా ఇటీవల భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకం సాధించిన వందనపు శృతి చంద్రమోహన్లను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# రైతుల లబ్ధికే కొనుగోలు కేంద్రాలు

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**

రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కొనుగోలు కేంద్రాల ప్రధానోద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి, గుండ్లపల్లి ఎక్స్ రోడ్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్,హాకా, మెప్మాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరి,మొక్కజొన్నలు,పొద్దుతిరుగుడు గింజలను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ప్రైవేటు వ్యాపారులు,దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన రైతులను కోరారు. గతంలో కన్నా ఇప్పుడు ప్రభుత్వం మద్దతు ధరను పెంచినందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ–కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్ సర్పంచ్ చింతల ఉమారాణి–అనిల్ కుమార్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్వో నర్సింహారావు, డీఎం రజనీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ డీపీఎం ప్రవీణ్ కుమార్, వేణు, ఉప సర్పంచులు వి.లక్ష్మారెడ్డి, వి.సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సునిల్, జె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ కార్యకర్త బొల్లి శంకరయ్య దంపతులు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోగా, గురువారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## మూసీ పునరుజ్జీవన ప్రజాసంఘం -తెలంగాణ ప్రభుత్వ మూసీ పునరుజ్జీవన ఉపసంఘానికి వినతిపత్రం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 23:**




ఈనాడు మరియు సియాసత్‌లలో ఇవ్వబడిన musirdc@gmail.com eT]jáTT musirrdc@gmail.com అనే రెండు ఈమెయిల్ ఐడిలు 'అస్తిత్వంలో లేని' ఈమెయిల్ చిరునామాలుగా బౌన్స్ అవుతున్నాయి.ప్రామాణికత కోసం,అభ్యంతరాలు మరియు సూచనలను కోరుతూ అధికారిక ప్రకటన జారీ చేయాలన్న మా పట్టుదల ఎంత కీలకమో ఇది నిరూపిస్తుంది.మూసీ పునరుజ్జీవన ప్రజాసంఘం, తెలంగాణ ప్రభుత్వ మూసీ పునరుజ్జీవన ఉపసంఘానికి 9 ఏప్రిల్ 2026 మరియు 23 ఏప్రిల్ 2026 తేదీలలో రెండు వినతిపత్రాలను పంపింది.10 ఏప్రిల్ 2026న ప్రతినిధి బృందం టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసింది.ఆయన వెంటనే ఫోన్ ద్వారా ప్రతినిధి బృందాన్ని ఉపసంఘం సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో మాట్లాడించారు.23 ఏప్రిల్ 2026న ప్రతినిధి బృందం ఉపసంఘం సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని కలిసి, వినతిపత్రాన్ని స్వయంగా అందజేసి,మా వినతిపత్రాన్ని క్లుప్తంగా వివరించింది.మా వినతిపత్రాలలో లేవనెత్తిన సమస్యలపై త్వరలో ఉపసంఘంతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ధన్యవాదాలుప్రజల కమిటీ ఫర్ మూసీ రిజువనేషన్, హైదరాబాద్ తరపున

# కల్వకుర్తి మున్సిపాలిటీ మహిళా కో-ఆప్షన్ సభ్య పదవికి వాజిదా జహీర్ నామినేషన్

### మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా వాజిదా జహీర్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 23**
కల్వకుర్తి మున్సిపాలిటీలో మహిళా కో–ఆప్షన్ సభ్య పదవికి వాజిదా జహీర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో ఆమె తన అభ్యర్థిత్వ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న వాజిదా బేగం నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.మహిళల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా వాజిదా బేగం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు బోడ పాండయ్య(మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్. ) కస్తూరి శ్రీను. మధు. నాగేష్ . బాల్ జంగయ్య . శేఖర్. రాజు . రామస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# మెడ్‌వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు ఐఎంఎ జగిత్యాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 23**
ఎర్లీ డెడికేషన్ సేవ్ లైఫ్ అనే ముఖ్య సందేశంతో ఈ శిబిరం నిర్వహించబడుతోంది. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే, చికిత్స సులభంగా, విజయవంతంగా చేయవచ్చు. ఈ అవగాహనతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ఈ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ శిబిరంలో క్రింది ముఖ్య పరీక్షలు మరియు సేవలు అందు బాటులో ఉంటాయి:ఒరల్ కేవిటీ పరీక్ష ,పాప్ స్మియర్ టెస్ట ,మామోగ్రా,బ్రెస్ట్ పరీక్షబయాప్సిసిఎ–125 పరీక్షయు ఎస్ జి (అల్ట్రాసౌండ్ స్కాన్)పి ఎస్ ఎ పరీక్ష ఈ శిబిరంలో ప్రముఖ వైద్యనిపుణులు పాల్గొని మీకు సమగ్ర సలహాలు అందిస్తారు:డా. కౌశిక్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ & రోబోటిక్ సర్జన్ హారిక క్లినికల్ & రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కృష్ణ చైతన్య ఎం.డి రేడియో డయాగ్నోసిస్ నిపుణులుశిబిర వివరాలు: తేదీ: 12 మే 2026స్థలం: ఐ ఎం ఎ హాల్, జగిత్యాలనమోదు & సమాచారం:శిబిరానికి హాజరుకావడానికి ముందుగా మీ పేరును నమోదు చేసుకోవాలని వినయపూర్వకంగా కోరుతున్నాము.ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించండి.ముందస్తు జాగ్రత్తే ప్రాణరక్షణ రండి, పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండండి!

# సేవా భావం చాటుకున్న దంపతులు ఘనంగా అన్నదాన కార్యక్రమం

### కీసరి జ్యోతి నాగన్న ముదిరాజ్





**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 23 )**
కోదాడ శనిగల రామకృష్ణ అనాధ ఆశ్రమంలో నాగన్న పెళ్లి రోజును పురస్కరించుకుని, వికలాంగులకు అందులకు మానసిక రుకృతో బాధపడుతున్న వారికి అన్నదానం చేసినారు, తమ వివాహా రోజుని పురస్కరించుకుని అనాథలకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆడంబరాలకు పోకుండా పేదలకు భోజనం వడ్డించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ట్రస్టు వారు ఆశీర్వదిస్తూ,ముత్యాల్లాంటి మనసుల కలయికకు నేడే వేడుకఅని పరస్పరగౌరవం, అంతులేని అనురాగంతో సాగుతున్న మీ వివాహ బంధం ఎందరికో స్ఫూర్తిదాయకం.అని ?కష్టసుఖాలను సమానంగా పంచుకుంటూ, ఒకరికొకరు తోడుగా నిలిచిన ఈ మధుర క్షణాలను అభినందిస్తూ... మీరు మరిన్ని ఇలాగే సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# రాష్ట్ర గవర్నర్ని కలిసిన ఉపకులపతి ఆచార్య ఉమేశ్

### విశ్వవిద్యాలయాలను ప్రగతి పథంలో తీసుకెళ్లండి కులపతి శివ్ ప్రతాప్ శుక్లా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఐన శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా ని కలిశారు. హైదరాబాదులో విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని విశ్వవిద్యాల యానికి నాలుగు అనుబంధ కళాశాలలో కొత్త కోర్సులను తీసుకురావడానికి ప్రయత్నాలు చేసామని దానిలో భాగంగా న్యాయ, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు చేశాను ఫార్మసీ కళాశాలలో కొత్త కోర్సులను తీసుకువచ్చామని సిబ్బందికి బోధన బోధనేతర సిబ్బందికి విద్యార్థులకు కూడా ముఖ బయోమెట్రిక్ అమలు చేస్తున్నామని, అన్ని కళాశాలలకు డిజిటల్ తరగతి గదులను, మిషన్ భగీరథ పైప్లైన్ సాయంతో అన్ని 24 గంటల నీటి సదుపాయం ఏర్పాటు చేశామని, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించామని, ఉపాధి సౌకర్యాలు మెరుగుపరచడానికి రెండు సార్లు జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేశామని, విశ్వవిద్యాలయాన్ని బోధనలో,పరిశోధనలలో,అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఇతర సదుపాయాల కోసం అవసరమైన నిధులను సమకూర్చవలసిందిగా తెలియజేశారు.

# సారంగపల్లి యువకుడి అరుదైన విజయం

### - ఉస్మానియా వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన రామగిరి శేఖర్



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 23, 2026:**
పేద రైతు కూలీ కుటుంబంలో జన్మించి కష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యలో అరుదైన విజయాన్ని సొంతం చేసుకున్న సారంగపల్లి గ్రామ యువకుడు డాక్టర్ రామగిరి శేఖర్ స్థానికులకు గర్వకారణంగా నిలిచారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సారంగపల్లికి చెందిన రామగిరి లింగయ్య, రత్న దంపతుల కుమారుడైన శేఖర్ పట్టుదల, కృషితో ఉన్నత చదువులు కొనసాగిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతున్న శేఖర్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ ఆర్. వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో తన "హైదరాబాద్ లోని ఎలక్ట్రానిక్స్ రిటైల్ లో కన్స్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్స్ పాత్ర" పై పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి అసాధారణ లక్ష్యాన్ని సాధించిన శేఖర్ విజయగాథ యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు. కష్టపడితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని ఆయన నిరూపించారని అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా

**అడ్డు అదుపు లేకుండా దొంగ ఇసుక తరలింపు - ప్రతిరోజు లారీలు , టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక తరలింపు**

**అధికారులు దాడులు చేసి పట్టుకున్న తీరుమారని మాఫియా - వాహనాన్ని పట్టుకుంటే ఫైన్ కట్టి వెళ్ళిపోతున్నారు**

**ఏదైనా బండి సీజ్ చేస్తే ప్రజాప్రతినిధుల ఒత్తిడి - ఇసుక మాఫియా తో మైనింగ్ శాఖ ఉద్యోగులపై ఒత్తిడి**

**తక్కువ మంది ఉద్యోగులు.. సవాల్ విసురుతున్న ఇసుక ట్రాక్టర్లు- ఇలాగే జరిగితే నీటి విలువ సామర్థ్యం తగ్గిపోయే అవకాశం**

**చెరువులు బావులు ఎండిపోతాయి - సాగు తాగు నీటికి కూడా కష్టాలు ఎదురవుతాయి**





**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 23**
జగిత్యాల జిల్లా అంతా గోదావరి పరివాహక ప్రాంతం తో కూడుకొని ఉంటుంది.. వేసవికాలం కావడం వలన గోదావరిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంటుంది ఇది అదునుగా అక్రమ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు.. దొంగతనంగా లారీలు,టిప్పర్ల , ట్రాక్టర్లు ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.. ధర్మపురి ప్రాంతంలో అయితే ప్రతిరోజు సాయంత్ర వేళ నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు యదేచ్ఛగా ఇసుక మఫియా పెట్రేగిపోతుంది.. ఒక్కో టిప్పర్ ధర్మపురి నుండి జగిత్యాల వరకు కనీసం రెండు నుంచి మూడు ట్రిప్పులు ఇసుక అక్రమంగా తరలిస్తుంది.సారంగాపూర్, బీర్పూర్ మండలాల పరిధిలోని మంగేళ, కొల్వాయి, తుమ్మెనల, తదితర గ్రామాల నుండి దాదాపు ప్రతిరోజు 100 నుంచి 200 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు..రాయికల్ మండల పరిధిలోని అయితే అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక మూటపెల్లి, ఇటిక్యాల, కొత్తపేట గ్రామాల పరిధిలో నుండి ఇసుక దాదాపు 100 ట్రాక్టర్ల వరకు ప్రతిరోజు తరలించడం ఇక్కడ సాధారణ విషయంగా మారింది..ముఖ్యంగా ఇటిక్యాల గ్రామ పరిధిలో వి.డి.సి. ద్వారా టెండర్లు దక్కించుకొని గ్రామస్తులు అక్రమ ఇసుక కు నిర్దిష్టమైన టిక్కెట్ ధర నిర్ణయించినట్టు సమాచారం .టెండర్ దక్కించుకున్న వారికి 300 రూపాయలు చెల్లించి ట్రాక్టర్ నిండా ఇసుక తీసుకెళ్తున్నారు. దాదాపు ఈ మూడు రోజుల వ్యవధిలో రాయికల్ తహసిల్దార్ నాగర్జున మూడు ట్రాక్టర్లను సీజ్ చేయడం, రెవెన్యూ అధికారులు వస్తున్నారు అనే సమాచారంతో ఒక ట్రాక్టర్ ను గోదావరిలోని వదిలేసి ఇంజన్ తీసుకెళ్లడం సమస్య తీవ్రతను చెప్పకనే చెబుతుంది.. అంతేకాకుండా అదే ఊరికి సంబంధించిన ఒక వీఆర్ఏ ట్రాక్టర్లు పట్టుకుంటే ఊరివాళ్లు అడ్డం తిరిగి ట్రాక్టర్లు తిరిగి తీసుకోవడం జరిగింది. దీనిపై రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు కూడా నమోదయింది.. అసలు ఇసుక మాఫియా ఇంతలా చేలరే గిపోతుంటే వీరి వెనుక ఉన్న బడా నాయకులు ఎవరు ...?అనే అనుమానం ప్రజల్లో వ్యక్తం అవుతుంది..మెట్పల్లి పరిధిలోని మల్లాపూర్ ,ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలలో కూడా అక్రమ ఇసుక యదేచ్ఛగా తరలిస్తున్నట్లు సమాచారం.. ఇక కోరుట్ల పరిధిలోని నాగులపేటలో ఇసుకాసురులు ఏ విధంగా రెచ్చిపోతారో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే, కథలాపూర్ లో కూడా దొంగ ఇసుక తరలించేవారు చాలామంది ఉన్నారు. కొన్ని సందర్భాలలో కేసులు నమోదు చేసిన కూడా వెంటనే సీజ్ చేసిన ట్రాక్టర్లను లారీలను ఎవరో ఒకరు పెద్దమనుషులు ఫోన్ చేసి విడిపించడం ఆ తర్వాత మళ్లీ ఎవరిని లెక్కచేయకుండా అక్రమ ఇసుక తోడడం సర్వసాధారణ విషయంగా మారిపోయింది.. ఎక్కడికక్కడ గోదావరి పరివాహక ప్రాంతం మరియు వాగుల నుండి అక్రమంగా ఇసుకను తరలించడం వల్ల గోదావరి నదిలో నీటి విలువ ఉండకుండా పోయే అవకాశం ఉంది.. రాను రాను ఇసుక మాఫియా ఇదేవిధంగ ఇసుక మాఫియా ఇదేవిధంగా చెలరేగిపోతే ప్రభుత్వ ఆదాయానికి గండిపడడమే కాకుండా, నీటినిలువ సామర్థ్యం కూడా తగ్గిపోయే అవకాశం ఉంది.. అప్పుడు బావులు, చెరువులు ఎండిపోయి వ్యవసాయానికే కాకుండా తాగునీటికి కూడా కష్టమయ్యే అవకాశం ఉంది.. కావున ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ , రవాణా, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు..

# విత్తన దుకాణాలను తనిఖీచేసిన వ్యవసాయ , పోలీస్ శాఖ అధికారులు



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 23, 2026:,**
గురువారం రోజున మండలంలోని విత్తన దుకాణాలను, గోదాములను వ్యవసాయ , పోలీస్ శాఖ వారు సంయుక్తంగా తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించారు. ఇందులో భాగంగా చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ విత్తన డీలర్లకు సూచనలు ఇచ్చారు. నకిలీ పత్తి విత్తనాలు, నాసిరకం విత్తనాలను అమ్మకూడదని, నాణ్యమైన విత్తనాలను ఏమ్మార్పీ ధరలకే విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని హెచ్చరించారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. అదే విధంగా రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు నాణ్యమైన విత్తనాలను అధీకృత డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, కొనుగోలు తరువాత రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని, నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోకూడదని సూచించారు. లూజ్ పత్తి విత్తనాలు లేదా నకిలీ పత్తి విత్తనాలు సాగు చేయడం వలన ప్రమాదాలు మరియు నష్టాలు ఉన్నాయి, అనధికార విత్తనాల నాణ్యత హామీ ఉండదు.దిగుబడి తగ్గే అవకాశం ఉంది.కలుపు మందుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.చట్టపరమైన చర్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది, అని తెలిపారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకయ్య,ఏ ఎస్సై అబ్దుల్ మజీద్ ఖాన్, సిబ్బంది ఉన్నారు

# కంచే చేను మేసినట్లు

## రక్షించాల్సిన వారే భక్షిస్తే సామాన్యుడికి దిక్కెవరు?

## గరిడేపల్లిలో 'సెటిల్మెంట్ల' రాజ్యం - వెలుగు చూడని వాస్తవ పరిస్థితులు

## కప్పెడుతున్న అధికార గణాలు!

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 23)**

గరిడేపల్లి మండలంలో చట్టం తన పని తాను చేస్తోందా? లేక 'సెటిల్మెంట్ల' కనుసన్నల్లో నడుస్తోందా? ఇటీవల వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, మరణాలు అధికారిక రికార్డుల్లోకి ఎక్కకపోవడం, పత్రికల్లో కనిపించకపోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? బాధితులకు న్యాయం జరుగుతోందా లేక భారీ మొత్తంలో చేతులు మారుతున్న కమిషన్లకే ప్రాధాన్యత ఇస్తున్నారా? ఇప్పుడు ఇవే ప్రశ్నలు??? గరిడేపల్లి మండల ప్రజల్లో కలకలం రేపుతున్నాయి

**ఘోరప్రమాదం.. కానీ రికార్డుల్లో శూన్యం**

తాజా సంఘటనే అందుకు నిదర్శనం. ఈ నెల 20న (సోమవారం) సాయంత్రం గరిడేపల్లి పరిధిలో లారీ-ట్రాక్టర్ మధ్య ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలైంది. ధాన్యం అంతా రోడ్డు పాలైంది. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా, ఎక్కడా దీనికి సంబంధించిన చిన్నపాటి సమాచారం కూడా బయటకు రాకపోవడం వెనుక 'సెటిల్మెంట్' రాయబారాలు నడిచాయన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి.

**వరుస ఘటనలు.. మిన్నకుండిన యంత్రాంగం**

గతంలోనూ గడ్డిపల్లి ఫంక్షన్ హాల్‌లో కనీస రక్షణ కవచాలు లేకుండా పనిచేస్తూ ఓ కార్మికుడు విద్యుత్ షాక్‌తో మరణించినా, అది కేవలం నష్టపరిహారం ఒప్పందంతోనే ముగిసిపోయిందనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే సర్వారం ఎక్స్ రోడ్ వద్ద మిల్లులో జరిగిన భారీ పేలుడు వల్ల సమీప గ్రామాల్లో ఇళ్లు కంపించినా, ప్రజలు ధర్నా చేసినా.. కాలక్రమేణా ఆ కేసు అటకెక్కింది. తాజాగా సర్వారం రోడ్డులో బైక్ ప్రమాదంలో పాస్టర్ మృతి

**పర్సంటేజీల పర్వం.. అమ్ముడుపోతున్న విశ్వసనీయత**



మండలంలోని కొందరు అధికారులు, నకిలీ విలేకరులు కుమ్మక్కై ఇలాంటి ఘటనలను బయటకు రాకుండా తొక్కిపెడుతున్నారనే ప్రజల్లోవిమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. ప్రతి ప్రమాదం లేదా వివాదాన్ని ఒక 'వ్యాపార అవకాశం'గా మార్చుకొని, బాధితులు-నిందితుల మధ్య మధ్యవర్తిత్వం వహిస్తూ భారీగా 'పర్సంటేజీలు' వసూలు చేస్తున్నారని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

**పశ్నార్థకంగా బాధితుల పరిస్థితి**

డబ్బున్న వారు సెటిల్మెంట్ల ద్వారా కేసుల నుండి బయటపడుతుంటే, నిరుపేద బాధితులకు అసలైన న్యాయం అందుతుందా? లేక ఒత్తిళ్లకు తలొగ్గి రాజీ పడుతున్నారా? అనే భయం ప్రజల్లో నెలకొంది. వ్యవస్థాగత లోపాల వల్ల బాధితులు కోర్టుల చుట్టూ తిరగలేక, అడిగేవారు లేక మౌనంగా ఉండిపోతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

గరిడేపల్లి మండలంలో జరుగుతున్న ఈ ' సెటిల్మెంట్స్ 'పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. పారదర్శకమైన విచారణ జరిపి, జరిగిన ప్రతి ఘటనపై వాస్తవాలను బయటపెట్టాలి. అప్పుడే ప్రజలకు వ్యవస్థపై నమ్మకం కలుగుతుంది.

**ప్రశ్న ఒక్కటే**

న్యాయం గెలుస్తుందా? లేక సెటిల్మెంట్ల చీకట్లోనే నిజం సమాధి అవుతుందా? సత్యమేవ జయత్నే

# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

**- ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్23(మీడియా టుడే):**
మణుగూరు మండలం, లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు.కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ, మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు.ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏ టీ సి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రిషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు.ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి,ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు.ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకటరావు లు మాట్లాడుతూ**

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,**

"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ,**


ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా, భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర

# ఈనెల 25న మెగా జాబ్ మేళా

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా, సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర పేరిట భారీ మెగా జాబ్ మేళాను వేదిక సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్ సిద్దిపేట ఇందుర్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఈనెల 25 న శనివారం ఉదయం 9:00 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలు అర్హతలు 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ మరియు ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు.ఈ మెగా జాబ్ మేళాలో అనేక ఐటి,ఫార్మసీ,ఇండస్ట్రీ, వివిధ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తాయి. ఆసక్తి గల అభ్యర్థులు, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తమ వెంట విద్యార్హత ధృవపత్రాల జిరాక్స్ కాపీలు, పాస్పోర్ట్ ఫోటోలు మరియు కనీసం 5 రెజ్యూమ్ కాపీలతో హాజరు కావాలి.జిల్లాలోని యువతీ యువకులు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సీపీ కోరారు.పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, సామాజిక బాధ్యతగా యువతకు ఉపాధి కల్పించే దిశగా ఈ ఉద్యోగ మిత్ర కార్యక్రమాన్ని చేపడుతోందని సిపి రష్మీ పెరుమాళ్ తెలిపారు.

# వెలిదండ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 'సాంస్కృతిక మేళా' కరపత్రం విడుదల



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 23 )**

గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో మన ఊరి బడిని ఉన్నత సౌకర్యాలతో తీర్చిదిద్దడం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెలిదండ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాఠశాల నూతన వసతుల కల్పన కోసం నిధుల సేకరణలో భాగంగా వచ్చే నెల (మే) 3వ తేదీ, ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు గ్రామంలో "సాంస్కృతిక మేళా" నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మలిదశ ఉద్యమకారుల జె.ఏ.సి (జేఏసీ ) కార్యదర్శి మేకల నాగేశ్వరరావు గారు , గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గారు మరియు గ్రామ పెద్దలు చెనగని సాంబయ్య గారు కలిసి విడుదల చేశారు.

**ముఖ్య ఉద్దేశ్యం:**

పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులను సేకరించడం మరియు ప్రజా కళాకారుల సహకారంతో విద్యార్థుల కోసం మెరుగైన విద్యా వనరులను సమకూర్చడమే ఈ మేళా ప్రధాన లక్ష్యం.

**కార్యక్రమ విశేషాలు:**

విశిష్ట అతిథులు: శ్రీ ఆకునూరి మురళి (రిటైర్డ్ ఐఏఎస్ ), శ్రీ తమ్మారెడ్డి భరద్వాజ (సినీ నిర్మాత), ప్రొఫెసర్ కాసీం (ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్). ముఖ్య అతిథులు: మాజీ ఎమ్మెల్యే శ్రీ జూలకంటి రంగారెడ్డి, శ్రీ పోటు రంగారావు, శ్రీ వి. కోటేశ్వరరావు, శ్రీ గన్నా చంద్రశేఖర్.సందేశాలు: శ్రీ త్రిపురం అంజన్ రెడ్డి , శ్రీ అందె సత్యం, శ్రీ అంబటి నాగయ్య,, శ్రీ జె. విరాట్ కుమార్, సర్పంచ్ ఎష్ట సాంబయ్య. సాంస్కృతిక ప్రదర్శనలు: విమలక్క (అరుణోదయ ప్రజాగాయకులు ), ఏపూరి సోమన్న(ప్రజా వాగ్గేయకారులు) , జయరాజ్, నిస్సార్, యశ్ పాల్, యోచన, నాగరాజు, కుంట శ్రీనివాస్ వంటి ప్రముఖ ప్రజా కళాకారులచే ప్రదర్శనలు ఉండనున్నాయి.ఈ సంస్కృతిక మేళాకు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి, పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించి దిగ్విజయం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎలుగురి నర్సింహారావు, మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య , చెన్నగాని వెంకన్న, వార్డ్ మెంబర్స్ గండు యల్లయ్య, ములకపల్లి నాగరాజు, కమల్లా శ్రీకాంత్, కామల్లా వెంకటి, దుగ్గి చైతన్య, ఆదూరి శ్రీను, గ్రామ పెద్దలు కమల బాలయ్య, ఆదూరి సాయి, చెన్నగాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**- కార్మికుల్లో ఆగ్రహం**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.**



నర్సంపేట ఆర్టీసీ డిపోలో చోటుచేసుకున్న విషాదకర ఘటన తీవ్ర కలకలం రేపింది. డిపోకు చెందిన ఓ ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడం కలవరపరి చింది. ఈ ఘటనతో డిపో పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం ప్రకారం, డ్రైవర్ శంకర్ గౌడ్ తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆవేదనతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సంఘటనను గమనించిన తోటి సిబ్బంది వెంటనే స్పందించి మంటలను ఆర్పి, తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను అత్యవసర చికిత్స కోసం సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్టీసీ కార్మికులు డిపో ఎదుట ఆందోళనకు దిగారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు అక్కడ మోహరించారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజల విశ్వాసమే బలం

**అభివృద్ధి పథంలో నాచారం ముందుకు - సాయిజెన్ శేఖర్**

**- కాలనీల రూపురేఖలు మారుస్తున్న రూ.14 కోట్ల అభివృద్ధి పనులు**

**- ప్రజలతో కలిసి ముందుకు... అపప్రచారాలకు ఐక్యంగా చెక్**



**ఉప్పల్, ఏప్రిల్ 23 (మీడియా టుడే ప్రతినిధి)**
రాఘవేంద్ర నగర్ పోచమ్మ గుడి నుండి అన్నపూర్ణ కాలనీకి వెళ్లే మార్గంలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, కార్పొరేటర్ పదవీకాలం చివర్లో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తీసుకొచ్చిన అభివృద్ధి పనుల శాంక్షన్లపై కొంతమంది "పనులు కావు, శాంక్షన్ కాలేదు" అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. మా హయాంలో శాంక్షన్ అయిన మొత్తం రూ.14 కోట్ల పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విఠల్ యాదవ్, మారయ్య, రాజబాబు, దేవులపల్లి యాదగిరి, నరేందర్ గౌడ్, మన్సూర్, గుజ్జ రాజు, అప్పు, పరశురాం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్(బి)లో మిన్నంటిన సంక్షేమ వారోత్సవాలు

**-మాతృమూర్తులకు పాదపూజతో భావోద్వేగ క్షణాలు.**

**-ప్రతిభావంతులకు ఘన సన్మానం - సహపంక్తి భోజనాలతో సమానత్వ సందేశం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్స వాలు" నాలుగో రోజు కార్యక్ర మాలు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) లో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మికత, సంస్కారం, సమానత్వం, విద్యా ప్రోత్సాహం ఇలా ఆల్ రౌండ్ గా నిలిచిన ఈ కార్యక్రమాలు తల్లిదండ్రులు, విద్యార్థులను భావోద్వేగానికి గురిచేశాయి. వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ప్రతి ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమనే సందేశాన్ని చాటి చెబుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. తాంబూలంలో పాదాలను ఉంచి పవిత్ర జలంతో కడిగి, పూలతో అలంకరించి, నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్న విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఆనందభాష్పాలు పెట్టారు. ప్రాంగణం ఒక్కసారిగా భావోద్వేగ వాతావరణంగా మారింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వినయం, కృతజ్ఞత, కుటుంబ విలువలు, సంస్కారం మరింత బలపడినట్లు పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, క్రీడలు, వక్తృత్వం తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముగ్గురు బెస్ట్ స్టూడెంట్స్‌కు వారి తల్లిదండ్రులకు శాలువాలతో ఘన సన్మానం చేసి, షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ ఘట్టం హాజరైన విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. "మేమూ కష్టపడి చదివి తదుపరి సారి పురస్కారాలు అందుకుంటాం'' అంటూ పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హాస్టళ్లలో అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా వసతులు, మెనూ, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలపై తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు"మేము క్రమశిక్షణతో ఉంటామమంచి పౌరులుగా ఎదుగుతాము తల్లిదండ్రులకు గౌరవం ఇస్తాము. విలువలను పాటిస్తాము "అంటూ ప్రతిజ్ఞ చేశారు.తదనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది అందరూ కలిసి ఒకే చోట సహపంక్తి భోజనాలు చేశారు. ఈ దృశ్యం సమానత్వానికి ప్రతీకగా నిలిచింది. హాస్టల్ ఒకే కుటుంబమనే భావనను మరింత బలపరిచింది.ఈ సందర్భంగా తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంక్షేమ శాఖ చేస్తున్న కృషికి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రుల ఫోటోలు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి), ఏప్రిల్ 23**
కాగజ్‌నగర్ మండలంలోని కోస్నీ గ్రామంలో ఉన్న అంగన్వాడి పాఠశాలలో యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లబాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేస్తూ, వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. చిన్నారులు విద్యలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ.ఎ. గంగా భవాని, మీనా సౌందర్య, ఆశా వర్కర్ మంజులతో పాటు గ్రామ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాలతో సాగింది.



## సమాజంలో వెలకట్టలేని ఆస్తి విద్య మాత్రమే. తహసీల్దార్ సరిత



**మునగాల, ఏప్రిల్ 23 (మీడియా టుడే)**
నేటి సమాజంలో వెలక ట్టలేని ఆస్తి విద్య మాత్రమే నని అలాంటి విలువైన విద్యను మన పిల్లలకు అందించేందుకు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే సమసమాజ నిర్మాణం జరిగి కుల మత వర్గ తారతమ్యాలు ఎక్కువ తక్కువ అనే బేదాభిప్రాయాలు తొలగిపోయి మన పల్లెలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్థానిక తహసీల్దార్ సరిత అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయనందు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాఠశాల నందు నిర్వహించిన పరీక్షల్లో మరియు ఆటల్లో పాటల్లో వివిధ కార్యక్రమాలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె సర్టిఫికెట్లు మరియు బహుమతులు ప్రధానం చేశారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమెమాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ప్రతిభ మాత్రమే కొలమానం అని విద్యార్థిని విద్యార్థులు , ఆటల్లో పాటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చదువుల్లో అన్ని రంగాలలో ముందుండాలన్నారు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వీలైనంతవరకుతమ యొక్క పిల్లలకు సామాజిక మాధ్యమాలు, టీవీలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని తమ యొక్క చదువుల్లో సమాచారాన్ని విజ్ఞానాన్ని పెంచుకునేందుకుకు మాత్రమే సెల్ ఫోన్ ని వినియోగించాలని అదేవిధంగా, పిల్లలపై ఒత్తిడి లేని చదువుని అందించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, ఉషారాణి, ప్రభాకర్ రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా ఆటల పోటీలు నిర్వహణ

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 23 :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టౌన్ మండలంలోని భూపాలపట్నం గ్రామ ప్రాథమిక పాఠశాలలో కార్మిక సంఘం జ×ఖ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా విద్యార్థుల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుర్చీ ఆట, చెంచా ఆట, సూదిదారం వంటి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు గ్రామ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్ దుర్గయ్య, ప్రమీలతో పాటు గ్రామ కమిటీ సభ్యులు కలిసి నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండో బహుమతులను ప్రకటించగా, మేడే రోజున ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం మేడే విశిష్టతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ కమిటీ సభ్యులు దుర్గయ్య, తిరుపతి, బ్రహ్మయ్య, ఆత్రం లక్ష్మీ, నానయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొత్త పార్టీ పెట్టండి**

**బిఆర్ఎస్ రెబల్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొంకటి లింగ మూర్తి**



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 23**
మాజీ మంత్రి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఇప్పటికైనా మించిపోయిందేమి లేదని అది మునిగిపోయే నావ లాంటిదని బిఆర్ఎస్ రెబల్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొంకటి లింగ మూర్తి గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు ఈటల రాజేందర్ పై లేనిపోని ఆరోపణలు చేసి నిరూపించకుండానే బయటకు పంపేసారని గుర్తు చేసిన ఆయన కేసీఆర్ పెద్ద మోసగాడని, ఎందరినో నిండా ముంచిన వ్యక్తిగా అభివర్ణించారు. 1200 మంది బలిదానాలతో తెలంగాణ వస్తేఅన్నింటిని త్యాగం చేసిన వాళ్ళని పట్టించుకోకుండా, వ్యతిరేకంగా పోరాడిన వారికి మంత్రులను చేసినారానని, పోరాడిన వారికి గుంట భూమో, రెండు పడుకల ఇల్లో ఇస్తే కొంత పుణ్యమైన వచ్చేదని, ధరణి పోర్టల్ వల్ల కౌలు దారులు ఏండ్ల తరబడి తెచ్చుకున్న కౌలు చట్టం నిష్ప్రయోజనమయి దొరల భూములు దొరలకు దక్కేలా చేసాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు ఇస్తానన్న భూములు ఇవ్వకపోగా వైకుంఠ ధమాలు, క్రీడా ప్రాంగణాల పేరుతో దళితుల భూములు గుంజుకున్నారన్నారు. కేసీఆర్ తప్పిదం వల్లనే తెలంగాణలో పార్టీ ఓడిపోయిందన్న ఆయన మళ్ళీ టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రాదని టిఆర్ఎస్ రెబల్ ఎంపీ అభ్యర్థి కొంకటి లింగమూర్తి అన్నారు.

## పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) అప్రైల్ 23:**
బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కు బెజ్జూర్ మండల ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.డయాలసిస్ సెంటర్ మంజూరు కావడం వల్ల కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఇది ఒక వరంగా మారిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా బెజ్జూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు కు, ఎమ్మెల్సీ దండే విఠల్ కు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## ఫస్ట్ ర్యాంకులు సాధించిన అక్కాచెల్లెల్లు

**సాయి నిహారిక, సిశిర ప్రతిభకు అభినందనలు**

**- నర్సరీ నుంచే అగ్రస్థానం**

**- ప్రతి తరగతిలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్న సోదరీమణులు**



**ఉప్పల్, ఏప్రిల్ 23 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ గీతాంజలి కాన్సెప్ట్ స్కూల్‌లో చదువుతున్న అక్కాచెల్లెల్లు ఇడపాక సాయి నిహారిక (4వ తరగతి), ఇడపాక సిశిర (2వ తరగతి) తమ ప్రతిభతో ఫస్ట్ ర్యాంకులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. నర్సరీ తరగతుల నుంచే ప్రతి క్లాస్‌లోనూ ఫస్ట్ ర్యాంకులు సాధిస్తూ వస్తుండటం గర్వకారణమని స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి రెడ్డి తెలిపారు.ప్రిన్సిపాల్ అభినందనలు. ..!విద్యలో ఈ ఇద్దరు విద్యార్థినులు చూపిస్తున్న కృషి, క్రమశిక్షణ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ శ్రీదేవి రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.టీచర్లు, తల్లిదండ్రుల ప్రశంసలు...!విద్యలోనే కాకుండా ప్రవర్తనలో కూడా సాయి నిహారిక, సిశిర ఉత్తమంగా నిలుస్తున్నారని ఉపాధ్యాయులు అభినందించారు. పిల్లల విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 23**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని ఎర్రగుంట, మొట్లగూడ ఎం.పి.పి పాఠశాలలను చివరి రోజు సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో నేటి నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న తీవ్ర ఎండల కారణంగా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండుటెండల్లో బయట ఆటలు ఆడితే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పిల్లలు ఒంటరిగా నదులు, చెరువులు, బావుల వద్ద స్నానాలకు వెళ్లకూడదని, అవసరం లేకుండా సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని తెలిపారు. ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రసజ్ఞ, సంజీవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన 'పోషణ్ పక్వాడ' వేడుకలు

## అంగన్‌వాడీ చిన్నారుల 'గ్రాడ్యుయేషన్ డే' సందడి



**జగిత్యాల జిల్లా. జగిత్యాల రూరల్ ఏప్రిల్ 23. మీడియా టుడే న్యూస్**
ఐసీడీఎస్ జగిత్యాల ప్రాజెక్ట్, పొలాస సెక్టార్ పరిధిలోని ధర్మారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడ' ముగింపు ఉత్సవం మరియు అంగన్‌వాడీ ప్రీ-స్కూల్ 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, ఉపసర్పంచ్ దీకొండ ప్రేమ్ నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పోషణ్ పక్వాడ**

?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ పక్వాడ ముఖ్య ఉద్దేశ్యం దేశ జనాభా ఆరోగ్యాన్ని మెరుగుపరచడమేనని తెలిపారు.(గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషకాహార దినోత్సవం) లో భాగంగా పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేసి, లోప పోషణ మరియు అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి తగు జాగ్రత్తలు సూచించారు. పోషకాహార అలవాట్లలో మార్పు కోసం వివిధ రకాల పోషకాలున్న ఆహార పదార్థాలను 'ప్రత్యక్ష ప్రదర్శన' ద్వారా వివరించారు.

నీటి సమతుల్యత కోసం పిల్లలకు తరచూ నీరు, పాలు, మరియు పండ్ల రసాలు అందించాలని తల్లులకు అవగాహన కల్పించారు.

**చిన్నారుల వికాసానికి 'గ్రాడ్యుయేషన్ డే'**

అంగన్‌వాడీ ప్రీ-స్కూల్ పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలకు సిద్ధమైన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.?"పిల్లల అభివృద్ధి నివేదికల ఆధారంగా వారికి స్టార్స్ కేటాయించి, తల్లిదండ్రుల సమక్షంలో వారి ప్రతిభను గుర్తించడం సంతోషకరం" అని సూపర్వైజర్ రాజశ్రీ తెలిపారు.?చిన్నారులు తయారు చేసిన బొమ్మలు, ఇసుకతో ఆటలు వంటి స్వేచ్ఛయుత కార్యకలాపాల ద్వారా వారి శారీరక మానసిక మెదడు వికాసం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

**సెల్ ఫోన్ వాడకంపై హెచ్చరిక**

పిల్లలు అతిగా సెల్ ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాలపై సూపర్వైజర్ ఆందోళన వ్యక్తం చేశారు. కంటి చూపు మందగించడం, నిద్రలేమి, తలనొప్పి.మెడ నొప్పి, అలసట ఆలోచనా శక్తి తగ్గడం.చర్మ సంబంధిత అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని తల్లిదండ్రులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, ఉప సర్పంచ్ దీకొండ ప్రేమ్ నాథ్, అంగన్‌వాడీ టీచర్ సరితారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,ఉపాధ్యాయులు రజిత, మహిళా అధ్యక్షురాలు హేమలత,విద్యార్థుల తల్లిదండ్రులు. తదితరులు.పాల్గొన్నారు

# మహిళల భద్రత సామాజిక బాధ్యత

## పరిశోధనాంశాలను వివరించిన

## సైకాలజీ అధ్యాపకురాలు డాక్టర్ అఫ్రిన్ వసీం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 23 :**
మహిళలు భయం లేకుండా స్వేచ్ఛగా జీవించగల వాతావారణాన్ని సృష్టించడానికి సామూహికంగా బాధ్యత వహించాలని గీతంలోని అప్లైడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అఫ్రీన్ వసీం అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్‌ఎస్) 'పరిశోధన చర్చల' శ్రేణిలో భాగంగా ఐదవ సెమినార్ ను గురువారం నిర్వహించింది. 'భయంలో జీవించడం: భారతదేశంలోని మహిళలపై లైంగిక హింస ముప్పు యొక్క మానసిక ప్రభావం' అనే శీర్షికతో జరిగిన ఈ ఉపన్యాసం, లైంగిక హింస యొక్క నిరంతర ముప్పు కారణంగా మహిళలు మోస్తున్న, విస్తృతంగా వ్యాపించి ఉన్న, తరచుగా విస్మరించబడే మానసిక భారాన్ని పరిశీలించింది. ఈ భయం వారి మానసిక ఆరోగ్యాన్ని, ప్రవర్తనను, రోజువారీ నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో డాక్టర్ వసీం వివరించారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 'అనాలిసిస్ ఆఫ్ సోషల్ ఇష్యూస్ అండ్ పబ్లిక్ పాలసీ' (వైలీ) జర్నల్ లో ప్రచురితమైన ఆమె పరిశోధన, అందులోని ప్రధాన అంశాలను డాక్టర్ వసీం వివరించారు. అనుభవపూర్వక పరిశోధనల ఆధారంగా, సమాజంలో లోతుగా పాతుకుపోయిన, ఈ సవాళ్లను పరిష్కరించడానికి మరింత అవగాహన, విధానపరమైన జోక్యం, బలమైన సహాయక వ్యవస్థల ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు. 'భయం యొక్క పటం'గా వర్ణించిన ఆరు కీలక అంశాలను డాక్టర్ వసీం సమర్పించారు. బహిరంగ ప్రదేశాలలో నిరంతర అతి జాగరూకత, మారిన జీవన విధానాలు–పరిమితమైన చలనశీలత, మహిళలు అవలంబించే సర్దుబాటు పద్ధతులు, ఆందోళన-భావోద్వేగ అలసట వంటి మానసిక ప్రభావాలు, రక్షణ పేరుతో కుటుంబం విధించే ఆంక్షలు, వ్యవస్థాగత మార్పు కోసం పెరుగుతున్న డిమాండ్లతో పాటు శారీరక హింస లేకపోయినా, భయమే నిజమైన హానిని కలిగించగలదని ఆమె అభిప్రాయపడ్డారు. అర్థవంతమైన సంస్కరణల కోసం పిలుపునిస్తూ, సకాలంలో న్యాయం, బలమైన చట్ట అమలు, సహాయక కుటుంబ వాతావరణం, బాధితులను నిందించే వైఖరులను సవాలు చేసే సాంస్కృతిక మార్పు యొక్క ఆవశ్యకతను డాక్టర్ వసీం నొక్కి చెప్పారు. న్యాయమైన సమాజానికి మహిళల భద్రతను నిర్ధారించడం ప్రాథమికమని స్పష్టీకరిస్తూ, ఆమె తన ఉపన్యాసాన్ని ముగించారు. జీఎస్ హెచ్‌ఎస్ సంస్థాగత పరిశోధన కమిటీ నిర్వహించిన ఈ చర్చాగోష్ఠిలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సమకాలీన భారతదేశంలో లింగం, భద్రత, మానసిక శ్రేయస్సుపై విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తూ, ఆసక్తికరమైన చర్చతో ఈ సమావేశం ముగిసింది.

# పొనుగోడు గరిడేపల్లి పాఠశాలలో అకస్మిక తనకి

## మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్





**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 23)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచ దంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని మండల విద్యాధికారి (ఎంఈఓ) పానుగోతు ఛత్రు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోనుగోడు జడ్పీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.

**నాణ్యమైన బోధనతోనే గుర్తింపు,**

ఎఫ్ ఎల్ ఎన్ (తొలిమెట్టు), ఎల్ఐపి కార్యక్రమాల భాగంగా విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా బోధన చేయాలని ఎంఈఓ సూచించారు. గరిడేపల్లి పాఠశాలలో రూపొందించిన ప్రోగ్రామ్ కార్డులను మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**నిక్కచ్చిగా జనగణన నిర్వహించాలి**

పోనుగోడు పాఠశాలలో తహశీల్దార్ ఎన్. స్రవంతి ఆధ్వర్యంలో జరుగుతున్న 'భారత జనగణన 2027' శిక్షణా కార్యక్రమానికి ఎంఈఓ హాజరయ్యారు. హౌస్‌లిస్టింగ్ ప్రక్రియపై రెండో బ్యాచ్ సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. దేశ అభివృద్ధి ప్రణాళికలు జనగణనపై ఆధారపడి ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరాలు సేకరించాలని తహశీల్దార్ సూచించారు.మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎంఈఓ ప్రత్యేక నిఘా పెట్టారు. వంట ఏజెన్సీలు మెనూ ప్రకారం రుచికరమైన, శుభ్రమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, ఏవైనా లోపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ గోపి, ట్రైనర్లు జి. దయాకర్, ఆర్. రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు వై. నర్సకుమారి, ఉపాధ్యాయులు జె. సాయిలు, నాగరాజు, శోభారాణి, సునీల రాణి సిఆర్పి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చదివే సమాజాన్ని మార్చగలదు

## ఎంఈఓ వెంకటేశ్వర్లు - ఆకలితీర్చే హాస్టల్లోనే విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది

## ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ నీలమ్మ



**మునగాల, ఏప్రిల్ 23 (మీడియా టుడే)-:**
చదివే ప్రతి వ్యక్తి జీవితాన్ని సమాజాన్ని మార్చగలదుఅని మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా హాస్టల్ విద్యార్థినీల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల్లో విద్యార్థినివిద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ తో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తూ ఉచితంగా విద్యావసతిని అందిస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు, వసతిగృహ సంక్షేమ అధికారి నీలమ్మ మాట్లాడుతూ ఆకలితీర్చే హాస్టల్ గదుల్లోనే విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచితంగా నోటు పుస్తకాలు బట్టలు పంపిణీ చేస్తూ పాలు పండ్లు గుడ్లు, శాఖాహార మాంసాహార భోజనాన్ని సమతుల్యంగా విద్యార్థులకు అందిస్తూ అన్ని రకాల వసతులతో హాస్టల్లో సకల సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ, పేద మధ్యతరగతి వెనకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తుందని కావున పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లని సద్వినియోగం చేసుకుంటూ బాగాచదువుకొని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు, అనంతరం విద్యార్థినిల తల్లిదండ్రులతో కలిసి హాస్టల్ నందు సామూహిక భోజనాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు హాస్టల్ విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి

## - సైనిక్ స్కూల్‌లో కలెక్టర్ సత్య శారద సందర్శన

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో కీలక సూచనలు




**వరంగల్, జిల్లా బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం అశోక్ నగర్‌లోని సైనిక్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల విద్యా విధానాలు, సదుపాయాలను సమీక్షించి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాన్ని కల్పించామని తెలిపారు. ఈ విధానంతో పాఠశాలల్లో ఉన్న పలు సమస్యలను గుర్తించి పరిష్కరించగలిగామని పేర్కొన్నారు. అలాగే ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారిని నియమించి వారానికి ఒకసారి పర్యవేక్షణ చేపట్టి విద్యా ప్రమాణాలు, భోజన సదుపాయాలు, మౌలిక వసతులపై నివేదికలు సేకరిస్తున్నామని చెప్పారు.విద్యార్థులు పెద్దలను గౌరవించాలని, మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా ఉండాలని, చిన్న సమస్యలకు మనస్తాపానికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి పాఠశాలలో "స్ఫూర్తి" కార్యక్రమం ద్వారా మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తి కంటే జ్ఞానం అనే విలువైన సంపదను అందించాలని, అదే వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించి వాటి భావాలను వివరించమని ప్రోత్సహించారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి.బి.సి.డబ్ల్యూ.ఓ పుష్పలత, అదనపు డి.ఆర్.డి.ఓ రేణుక, పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్, డైరెక్టర్ దామోదర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనూష, సాయిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 200 మంది తల్లిదండ్రులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు

## చిలుకూరు మండల నూతన సమాచార హక్కు

# రక్షణ చట్టం 2005 కమిటీ ఎన్నిక


**చిలుకూరు ఏప్రిల్ 23:(మీడియా టుడే లి):**
సూర్యాపేట జిల్లాచిలుకూరు మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీని కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ సలహాదారు అమరబోయిన వీరబాబు,బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్- నూకపంగు వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్- కందుకూరు వంశీ క్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్-మండవ వీరబాబు,జనరల్ సెక్రటరీ-మల్లెపంగు ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ-కందుకూరి కృష్ణమూర్తి,ఆర్గనైజర్-షేక్ మీరా,కో ఆర్గనైజర్-కోల శ్రీను, కోఆర్డినేటర్-సిద్దెల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# శ్రీ వాసవి జయంతి వేడుకలు నిర్వహించడం పట్ల హర్షం

**-తూములూరి లక్ష్మి నరసింహారావు కన్వీనర్ తెలంగాణ**

**రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం నియోజకవర్గం**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

GAD – State Functions - Celebration of Vasavi Matha Jayanthi Festival as State Function every Year on "Vaisakha Shukla Paksha Dashmi - Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

G.O.Ms.No.67 Dated: 22.04.2026
Read:-
Note of O.S.D. to Chief Minister Dated: 22.04.2026.
***

ORDER:

Government has decided to celebrate Sri Vasavi Matha Jayanthi Festival as State Function of Telangana on "Vaisakha Shukla Paksha Dashmi" every year.

2. Accordingly, all the District Collectors are requested to celebrate Sri Vasavi Matha Jayanthi as State Function on "Vaisakha Shukla Paksha Dashmi" every year. This year it is falling on 26th April.

3. The Youth Advancement Tourism & Culture Department is designated as Nodal department and shall take necessary further action in the matter, duly meeting the expenditure from their budget.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Spl. Chief Secretary to Govt., YAT&C Department, Telangana.
All Spl. Chief Secretaries / Prl. Secretaries / Secretaries of Telangana State Secretariat.
(with a request to inform the HoD's under their administrative control)
All the District Collectors in Telangana.
The Spl. Commissioner, I & PR, Telangana, Hyderabad.
Copy to:
The Director General of Police, Telangana, Hyderabad.
The Secretary to Governor, Lok Bhavan, Hyderabad.
The Prl. Secretary to Hon'ble CM, Telangana, Hyderabad.
The O.S.D to Chief Minister.
The O.S.D to Chief Secretary.
The P.S to Chief Minister.
The P.S. to All Hon'ble Ministers, Telangana State.
The P.S. to C.S/P.S to Secretary to Govt.(Poll.) /P.S to Addl. Secretary to Govt. (Proto.)
SF/SC.

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్య వైశ్యుల చిరకాల వాంఛను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత వారి ప్రతిపాదన మేరకు ది.22/4/26 న జి . ఓ. నశీ.67ను జారీచేస్తూ వైశ్య కుల దేవత మరియు దేశ ప్రజలకు ఆరాధ్య దైవం అయిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర పండుగ గా ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ, వైశాఖ శుక్ల పక్ష దశమి తిథి రోజు అనగా ఈ నెల 26న జయంతి వేడుకలు నిర్వహించాలని జి. ఓ . విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసినారు.

# నగరంలో నిరసన ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరిన బిజెపి నాయకులు



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 23 :**
హైదరాబాద్ నగరంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి అమీన్ పూర్ మండలం నుంచి బిజెపి నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ లో మహిళా బిల్లును వ్యతిరేకిచ్చిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా హైదరాబాద్ లో భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొనడానికి అమీన్ పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్ నుంచి రెండు బస్సులలో మహిళలు బయలుదేరినట్టు చెప్పారు. బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అధ్యక్షతన మహిళా నాయకురాలు అనూష ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలను తీసుకొని ర్యాలీకి ట్యాంక్బండ్ కు వెళ్లారు.

# 58వ డివిజన్లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి సహకారంతో శెట్టి రంగారావు టౌన్ నాయకులు మరియు డివిజన్ నాయకులు కలసి 58వ డివిజన్లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. చాగంటి నరసింహారావు వినోద కుమార్తె అర్షిత కల్యాణ లక్ష్మి చెక్కు ను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంనాకు వి ఆర్ ఓ షేక్ అన్వార్ 58వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి కుంచెపు కుమార్ కొరివి నరేంద్ర కన్న మోదుగు యోబు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పోరాటానికి టిఆర్ఎస్ మద్దతు

**- హామీలు అమలు చేయాలని డిమాండ్**



**మణుగూరు, ఏప్రిల్23(మీడియా టుడే):**
ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరులో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలుపుతూ మద్దతు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ప్రధాన డిమాండ్లు అయిన పెండింగ్ బకాయిల చెల్లింపు, జీతాల సవరణ, ఉద్యోగ భద్రత, ఖాళీ పోస్టుల భర్తీ, పదవీ విరమణ పొందిన వారికి రావలసిన ప్రయోజనాల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, విధుల్లో భద్రతా చర్యలు వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తే టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు.

# కాళేశ్వరం తీర్పుపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల హర్షం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 23 :**
పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అతిథి భవనంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పటాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , బాల్ రెడ్డి , శ్రీకాంత్ గౌడ్, తొంట అంజయ్య, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్ ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఎవరూ చేయలేని ఇంజనీరింగ్ అద్భుతాన్ని సృష్టిస్తూ, తెలంగాణ ప్రజల త్రాగు మరియు సాగునీటి కంటే ఎక్కువ ఏది కాదని తెగించి, ఎంత వేడుకున్నా కేంద్రం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోయినప్పటికీ, గుండె ధైర్యంతో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కాళేశ్వరాన్ని దిగ్విజయంగా నిర్మించి, తెలంగాణ రాష్ట్ర ప్రజల త్రాగు, సాగు నీటి కష్టాలు తీర్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు కాదు కూలేశ్వరం ప్రాజెక్టు అని, లక్ష కోట్లు గంగలో కలిశాయని, మొత్తుకుంటూ కుళ్ళు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్క ప్రాజెక్టు కనీసం ప్రపోజల్ కూడా చేయలేదు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు మీద పడి ఏడుస్తున్నారని అన్నారు. ఈ రోజు కాళేశ్వరం ఉండబట్టే హైదరాబాద్ కు త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బంది లేదని గుర్తుచేశారు. మరో 100 సంవత్సరాలకు ఉపయోగపడిన అంత పెద్ద ప్రాజెక్టును నిర్మిస్తే, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అక్కసుతో కెసిఆర్ అప్రతిష్టపాలు చేయాలని చూస్తూ దొంగ కేసులు బనాయించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని దుర్మార్గపు, కుయుక్తులు పన్నినా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం కేసీఆర్ పైన ఉంది కాబట్టి ధర్మం, న్యాయం బి ఆర్ ఎస్ పార్టీ వైపు ఉన్నాయి కాబట్టి, కోర్టు స్టే విధించిందని సంతోషం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఎస్బీఐ మధ్య చారిత్రాత్మక ఒప్పందం

**కార్మికులకు సహజ మరణానికి ?10 లక్షల ఉచిత భీమా**

**ఒప్పందం పై హర్షం వ్యక్తం చేసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు,ఏప్రిల్23(మీడియా టుడే):**
సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ పర్సనల్ డ ఫైనాన్స్ గౌతం పోట్రూ చొరవతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, ఎస్బీఐలో సాలరీ ఖాతా కలిగిన సింగరేణి కార్మికులకు సహజ మరణం సంభవించినప్పుడు వారి కుటుంబాలకు ?10 లక్షల ఉచిత భీమా అందుతుంది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పటికే యూనియన్ బ్యాంక్తో కుదిరిన ఒప్పందానికి కొనసాగింపుగా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్మిక కుటుంబాలకు ఇది గొప్ప భరోసా కలిగించే నిర్ణయమని పేర్కొన్నారు. సీఎండీ, డైరెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని కార్మికులు, వారి కుటుంబాలు స్వాగతిస్తున్నారని తెలిపారు. గతంలో టిబీజీకేఎస్ చొరవతో ఎస్బీఐతో భీమా పథకం ప్రారంభమై, ప్రమాద భీమా



?20 లక్షల నుంచి ?40 లక్షలు, ప్రస్తుతం ?1 కోటికి పెరిగినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు సహజ మరణ భీమా కూడా చేర్చడం కార్మిక సంక్షేమంలో కీలక ముందడుగని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఈ భీమా పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇతర బ్యాంకుల్లో సాలరీ ఖాతాలు కలిగిన కార్మికులకు కూడా ఇలాంటి ప్రయోజనాలు కల్పించాలని సూచించారు.

# బకాయిలు పేరుకుపోతుంటే సంస్థ బతికేదెలా

**సంస్థ బకాయిల చెల్లించాలని డిమాండ్ చేస్తూ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



**మందమర్రి మీడియా టుడే ఏప్రిల్ 23 2026:**
రామకృష్ణాపూర్ సిహెచ్పీ లో ఇన్చార్జి అయిందాల శీను, పిట్ సెక్రటరీ గుజ్. సతీష్ కాసిపేట ,మందమర్రి సివిల్ డిపార్ట్మెంట్ లోఈనెల 28న సంస్థ బకాయిల చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని విద్యుత్ సౌధ ముందు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేయనున్న నిరసన కార్యక్రమంకు సంబంధించిన వాల్ పోస్టర్ ని ఆవిష్కరుంచారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ సంస్థకు రావలసిన బకాయలు పేరుకుపోతుంటే సంస్థ ఏవిధంగా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతుందని దీనిపై ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఆలోచించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. వినతి పత్రాలు ప్రజాప్రతినిధులకు ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడంతో సింగరేణి నుండి బకాయిలు పడ్డ సంస్థలపై ఒత్తిడి పెంచాలని ఈ వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని త్వరలో మిగిలిన సంస్థల ముందు కూడా నిరసన,ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. లాభాలు మా ప్రభుత్వాలు వాళ్లే వచ్చాయని గొప్పలు చెప్పే ప్రజాప్రతినిధుల వద్ద కూడా చేయక తప్పదన్నారు. సింగరేణి ప్రజాప్రతినిధులు తమ అవసరాలకు సింగరేణిని వాడుకోవడం తప్ప చేసిందేమీ లేదని, ఇప్పటికే మెడికల్ బోర్డు బంద్ చేశారని, సంస్థ బకాయిలు పేరుకుపోతున్నాయని, కొత్తగా రావడం లేదని ఇదేవిధంగా జరిగితే అతి త్వరలో సంస్థ దివాలా తీయడం ఖాయమని, ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఆలోచించి సంస్థకు రావాల్సిన బకాయిలను ఆయా సంస్థల చేత ఇప్పించాలని అవసరమైతే సంస్థకు వచ్చిన లాభాలను తగ్గించుకోనైనా బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు (మోకాలు మరియు తుంటి) మరియు స్పోర్ట్స్ మెడిసిన్లో విస్తృతమైన అనుభవంతో, డాక్టర్ జయకృష్ణ రెడ్డి అధునాతన, కచ్చితమైన మరియు రోగి అవసరాలకు అనుగుణంగా ఆర్థోపెడిక్ సంరక్షణను అందించడంలో అగ్రగామిగా ఉన్నారు. ఆయన నైపుణ్యం ఉన్న రంగాలు: రోబోటిక్ మోకాలు మరియు తుంటి మార్పిడి ఆర్థ్రోస్కోపిక్ (కీహోల్) సర్జరీలు క్రీడా గాయాల నిర్వహణ (లిగమెంట్, మెనిస్కస్, భుజం గాయాలు) సంక్లిష్టమైన ట్రామా మరియు జాయింట్ ప్రిజర్వేషన్ విధానాలురోబోటిక్-సహాయక జాయింట్ రీప్లేస్మెంట్, ఆర్థరైటిస్ మరియు కీళ్ల సమస్యలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన కచ్చితత్వం, మంచి అమరిక, వేగవంతమైన కోలుకోవడం మరియు మెరుగైన దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది. మహబూబ్నగర్ మరియు దాని పరిసర ప్రాంతాల్లోని రోగులకు ఈ అధునాతన సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి, డాక్టర్ జయకృష్ణ రెడ్డి గారు ఔట్ పేషెంట్ కన్సల్టేషన్ల ప్రతి నెల 4వ తేదీ గురువారం ఓపీ కోసం మహబూబ్నగర్ టౌన్ లో అందుబాటులో ఉంటారు. కీళ్ల నొప్పులు, క్రీడా గాయాలతో బాధపడేవారు లేదా కీళ్ల మార్పిడిపై నిపుణుల సలహా కోరుకునేవారు ముందస్తు సంప్రదింపులు మరియు వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికల ద్వారా ప్రయోజనం పొందవచ్చు అని మేనేజర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. అపాయింట్మెంట్లు మరియు మరిన్ని వివరాల కోసం ధన్వంతరి హాస్పిటల్ రోహిత్ రెడ్డి 9247579400 సంప్రదించాలి.

మీడియా టుడే

శుక్రవారం,ఏప్రిల్ 24, 2026

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

### - కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్,జిల్లా బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.**
వరంగల్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడిటేషన్ కార్డులు అంద జేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ డా. సత్య శారద వెల్లడించారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్డులు జారీ చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్న పాత్రికేయులకు ప్రోత్సాహంగా 2026--2028 కాలానికి నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు.అక్రిడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, జర్నలిస్టులు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సిఫార్సులు చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి (డీపీఆర్వో) ప్రేమలతతో పాటు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాం రాంచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బోడిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా, బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.


## రౌండ్ టేబుల్ సమావేశం ఆహ్వానం

**నోయిడా కార్మిక ఉద్యమ అణచివేత**

**- యాక్టివిస్టులు, మేధావుల అక్రమ అరెస్టులు**

**పీపుల్ అగెనెస్ట్ స్టేట్ రిప్రెషన్ హైదరాబాద్ లో చర్చా వేదిక**

**బాపట్ల కృష్ణమోహన్,**
**మీడియా టుడే, ఏప్రిల్ 23:**




ఏప్రిల్ 2026లో ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా పారిశ్రామిక ప్రాంతంలో వేలాదిమంది కార్మికులు కనీస వేతనాల పెంపు మరియు మెరుగైన పని పరిస్థితుల కోసం భారీ నిరసనలు,సమ్మెలు చేపట్టారు .కాంట్రాక్ట్ కార్మికుల దోపిడీ, పెరుగుతున్న జీవన వ్యయం,అధిక పని గంటలకు వ్యతిరేకంగా ఈ పోరాటం సాగుతోంది.ఈ పోరాటానికి సంబందించి పీపుల్ అగెనెస్ట్ స్టేట్ రిప్రెషన్ హైదరాబాద్ లో చర్చా వేదిక నిర్వహిస్తుంది. ఈ చర్చలో ముఖ్యంగా నోయిడా కార్మిక ఉద్యమ అణచివేత – యాక్టివిస్టులు, మేధావుల అక్రమ అరెస్టుల గురించి మరియు నోయిడా కార్మిక పోరాటంపై జరుగుతున్న నిర్బంధాన్ని నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ చర్చా వేదికలో హైదరాబాద్ లోని హక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, సామాజిక ఆలోచనా పరులు పాల్గొంటారు అని,ప్రజాస్వామ్యవాదులందరికీ ఇదే మా సాదర ఆహ్వానం అని నిర్వాహకులు తెలిపారు.తేదీ: ఏప్రిల్ 25, శనివారం, 6 PMవేదిక: షోయబ్ హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి.నిర్వాహకులు: పీపుల్ అగెనెస్ట్ స్టేట్ రిప్రెషన్ఫోన్: 8374189307

## రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటీ

**నిజామాబాదు, ఏప్రిల్ 23: (మీడియా టుడే ప్రతినిధి)**



ఢిల్లీలోని 10 జన్ పథ్ ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. దాదాపు 15 నిమిషాల పాటు జరిగిన సమావేశం జరిగింది. రాష్ట్రంలోజరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాహుల్ గాంధీ కి టీపీసీసీ అధ్యక్షులు వివరంగా తెలిపారు.తాజా రాజకీయ అంశాలపై చర్చించిన ఇరువురు నేతలు రాష్ట్రంలో పార్టీ పరంగా జరుగుతున్న ఆర్గనైజేషన్ కార్యక్రమాలను స్పష్టంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివరించారు.డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, బిఎల్ ఏ నియామకాలు, అనుబంధ సంఘాల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో రాహుల్ గాంధీ కి మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల ఘనన జరిపి కుల ఘనన సమగ్ర అధికారిక సమాచారాన్ని ప్రకటించినట్టు రాహుల్ గాంధీ కి టీపీసీసీ చీఫ్ వివరించారు.దేశంలో చేపడుతున్న మహిళ రిజర్వేషన్ల బిల్లులో బిసి రిజర్వేషన్ల అంశాన్ని కూడా జోడించాలని మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.సానుకూలంగా స్పందించిన రాహుల్ గాంధీ.. అంతకు ముందు మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు , రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ కూడా రాహుల్ గాంధీ గాంధీ తో సమావేశం అయ్యారు.

# స్మార్ట్ ఫోన్‌కు అలవాటుపడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

**వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి**

**పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు, ఏప్రిల్ 23 (మీడియా టుడే ప్రతినిధి)**
వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. సెలవులను ఉల్లాసంగా గడుపుతూ, ఇష్టమైన రంగంలో ప్రతిభను మరింతగా మెరుగుపర్చుకునేలా కృషి చేయాలని హితవు పలికారు. డిచ్పల్లి మండలం సుద్దపల్లిలో గల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. నేటి నుండి వేసవి సెలవులు లభించగా, సెలవులలో ఏం చేస్తారని విద్యార్థులను వారి ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. స్విమ్మింగ్, కరాటే, డ్యాన్స్, సంగీతం వంటి వాటిలో తమ అభిరుచికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వీలైతే చారిత్రక ప్రదేశాలను సందర్శించాలని అన్నారు. సెలవులను వృథా చేసుకోవద్దని, స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, వారంలో అర గంటకు మించి పిల్లలు స్మార్ట్ ఫోన్ వినియోగించకుండా చూడాలన్నారు. బాలికల పట్ల వివక్షత చూపకుండా వారిని ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థినులకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, తహసీల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**-జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి - -జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

**-సమాజ అభివృద్ధికి భగీరథ మహర్షి చూపిన మార్గం ఆదర్శం**

**-బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్ కాదు “పీసీసీ కమిషన

**కేసీఆర్ కుటుంబంపై లక్ష్యంగా గోష్ కమిషన్ - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శలు**





**నడిగూడెం, ఏప్రిల్ 23 (మీడియా టుడే)**
కాలేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికలు తప్పుడు వివరాలపై ఆధారపడి ఉన్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినది “పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్‌గా మారింది” అని మండిపడ్డారు. గోష్ కమిషన్ చర్యలు పూర్తిగా కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నవేనని ఆయన పేర్కొన్నారు.బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు.టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి భయపెట్టాలనే కాంగ్రెస్ ప్రభుత్వ యత్నాలు విఫలమవుతాయని, తాము ఎలాంటి ఒత్తిడికీ లోనుకాకుండా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడిగా నిలిచారని విమర్శించారు.భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోకపోవడం ఎందుకని ప్రశ్నించిన మల్లయ్య యాదవ్, కేసీఆర్‌పై మాత్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలు సస్యశ్యామలంగా మారి, తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. జగిత్యాలలో కేసీఆర్ నిర్వహించిన సభతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు.ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన లీల బిక్షంను టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నలమాధ నారాయణరావు, ఇ కే పేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు, షేక్ జలీల్, కందిబండ సత్యం, కోలా ఉపేందర్, దున్న సుధాకర్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, పుట్ట సీతయ్య, లేళ్ల లింగయ్య, రణబోతు రామ్ రెడ్డి, లేళ్ల వెంకన్న, చింతకుంట్ల వెంకటరెడ్డి, ధనియాకుల కృష్ణమూర్తి, లేళ్ల వీరబాబు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు

**రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ప్రచారం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**
హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనం.రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు రైతులను ఆగం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ.ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేస్తు సాగునీటిని విడుదల చేయాలి.రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాలా నిజమని తేలిపోయింది.భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది.ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయింది.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజిలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలి.గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారును రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది, రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుంది అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సివిల్ ఇంజినీర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :** నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో కరీంనగర్ కన్సల్టెంట్ సివిల్ ఇంజనీర్స్ కరీంనగర్ సెంటర్ 2026- 2028 నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం అట్ట హాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ జనరల్ ఆడెపు కాశీరాం హాజరై ఎన్నికైన కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్గా నల్ల లక్ష్మయ్య, సెక్రటరీగా సబ్బని శ్రీనివాస్, కోశాధికారిగా కోమటి వేణు మాధవ్ , సభ్యులుగా భీమనాథుని రంజిత్ కుమార్, ప్రశాంత్, శ్రవణ్, రాజగోపాల్, సహకార్యదర్శిగా అనిల్, సహ కోశాధికారిగా ప్రమోద్, వైస్ చైర్మన్ గా అన్వర్, ఎల్ రాజు, జి. వి కిషన్, జగన్ప్రణయ్. స్మరణ్, ముఖ్యసలహాదారులుగా పాక పవనకృష్ణ, కోల అన్నారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, పెద్దపల్లి, నల్గొండ, జగిత్యాల, సిరిసిల్ల, మెట్పల్లి, కోరుట్ల ఇంజనీర్లు పాల్గొ న్నారు.

## నర్సంపేటలో విషాదం

### ఆర్టీసీ డిపో కార్మికుడి ఆత్మహత్యాయత్నం

రాష్ట్రంలో ఆర్టీసీ సమ్మె సెగలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. తాజాగా వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డిపోకు చెందిన కార్మికుడు శంకర్ గౌడ్ ప్రభుత్వ తీరుపై మనస్తాపం చెంది పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోవడం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వెంటనే గమనించిన తోటి కార్మికులు, స్థానికులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. శంకర్ గౌడ్ ఆరోగ్యం నిలకడగా ఉండాలని సహచర కార్మికులు ఆకాంక్షిస్తున్నారు.

## యాంటీ ర్యాగింగ్ , మత్తు పదార్థాల నివారణ , సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్



**నిజామాబాదు, ఏప్రిల్ 23 (మీడియా టుడే ప్రతినిధి)**

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల, నిజామాబాద్లో ఆంటీ ర్యాగింగ్ , మత్తు పదార్థాల నివారణ (Anti-Drugs) , సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, హాజరై విద్యార్థులకు చట్టపరమైన అవగాహనతో పాటు , సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక తీవ్రమైన నేరమని, దానికి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దెబ్బతీస్తుందని తెలియజేశారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డ్రగ్స్ కు సంబంధించినటువంటి సమాచారము ఎవరికి తెలిసిన 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులతో "సే నోటు డ్రగ్స్ ఎస్ టు లైఫ్" అని నినాదం చేయించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా క్రిష్ణ మోహన్ మరియు సూపరింటెండెంట్ డా నాగమోహన్ మాట్లాడుతూ, కళాశాలలో ర్యాగింగ్కు జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని, విద్యార్థుల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ (ఫ్రాం) ద్వారా ర్యాగింగ్ , డ్రగ్ అబ్యూస్ , సైబర్ క్రైమ్లపై సమగ్ర అవగాహన కల్పించారు. ర్యాగింగ్కు వ్యతిరేకంగా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, సైబర్ భద్రత పాటించడం పై ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ సంబంధించిన కరపత్రములు , పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ బి. ప్రకాష్, ఏసీపీ నిజామాబాద్ , సోమనాథం , డీఎస్పీ, ఆర్ఎన్సీసీ, ఈగిల్ సెల్ , వెంకటేశ్వరరావు, ఏసీపీ, సైబర్ క్రైమ్ , నిజామాబాద్,ఆరెట్టి నారాయణ (అడ్వొకేట్ ) , డా జలగం తిరుపతి రావు , డా కిషోర్ , వన్ టౌన్ ఎస్. హెచ్. ఓ రఘుపతి , నాగరాజు అధ్యాపకులు , వివిద విభాగలకు చెందిన మరియు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సమ్మె ఉద్రిక్తం, డ్రైవర్ శంకర్ పరిస్థితి విషమం**



**వరంగల్ జిల్లా, బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారని తెలిపారు. సమ్మె రెండో రోజు సందర్భంగా బస్సు సర్వీసులను కొనసాగించేందుకు తాత్కాలిక డ్రైవర్లను వినియోగిస్తున్న ప్రభుత్వ విధానాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ చర్యలు సమ్మెను బలహీనపరిచే ప్రయత్నమని వారు ఆరోపించారు. ఈ పరిణామాల నడుమ నర్సంపేట బస్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. తీవ్ర గాయాలతో ఉన్న శంకర్ను మొదట నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలించినట్లు వైద్యులు తెలిపారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు కార్మిక సంఘ నాయకులు ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధితుడికి పూర్తి స్థాయి వైద్య సహాయం ప్రభుత్వమే అందించాలని కోరారు. అలాగే ఆర్టీసీ కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సమ్మెకు ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్మికుల ఆందోళనలను గమనించి సరైన పరిష్కారం చూపాలని వారు అన్నారు. ఈ ఘటనతో కార్మికుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ తదుపరి చర్యలపై దృష్టి సారించినట్లు సమాచారం.

# రైతు వేదికల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **మొక్కజొన్నల కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలి**
- **మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి**
- **ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**
- **మార్కుఫెడ్ డిఎం, జిల్లా మార్కెటింగ్ అధికారికి వినతిపత్రం ఇచ్చిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 23,మీడియా టుడే.** గ్రామాల్లో ఉన్న రైతు వేదిక వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన మొక్కజొన్నలను కొనుగోలు చేసి జాప్యాన్ని నివారించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మొక్కజొన్నల మద్దతు ధర కన్నా రైతుల వద్ద నుంచి తక్కువకు కొనుగోలు చేస్తున్న దళారులు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ప్రతినిధి బృందం వరంగల్ జిల్లా మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ గారికి, మార్కెటింగ్ అధికారి శ్రీమతి సురేఖ గారికి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంటను రైతులు వేసినట్లు అధికారుల వద్ద గణాంకాలు ఉన్న అందుకు తగిన విధంగా పంటను కొనుగోలు చేయడానికి ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మొక్కజొన్నలను పండించిన రైతులను మధ్య దళారులు వ్యాపారులు దగా చేస్తున్నారని క్వింటాకు కేవలం 1600 నుంచి 1800 మాత్రమే కొనుగోలు చేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుకాలం కష్టించి పత్తి పంట కోల్పోయి మొక్కజొన్నలను పండిస్తే కనీస మద్దతు ధర క్వింటాకు 2400 రూపాయలు లభించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయకపోవడం అన్యాయం అన్నారు. జిల్లాలో కేవలం 13 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి అందులో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకుండా చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నో అష్ట కష్టాలకు వచ్చి మొక్కజొన్నలను పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే వారాల తరబడి ఎర్రటి ఎండలో పడి కాపులు కాస్తున్నారని అయినా గోనె సంచులు పరదాలు ట్రాన్స్పోర్ట్ హమాలీల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరోవైపు వాతావరణ ప్రతికూలత ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ప్రజా పాలన అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేసే చర్యలను మానుకొని రైతుల మొక్కలను బేషరతుగా కొనుగోలు చేసే విధంగా రైతు వేదికలు ఉన్న ప్రతి చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించి తక్షణమే రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రైతులకు జరిగే నష్టానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరులో ప్రజలముంగిటకే 'ప్రజా దర్బార్'

- **ఈనెల25నరాయిగూడెం గ్రామంలోశ్రీకారం**
- **ఒకేవేదికపైకిఅధికారయంత్రాంగం క్షేత్రస్థాయిలోనే సమస్యలకుచెక్**
- **రాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బోయిన వేణు వెల్లడి**



**నేలకొండపల్లి ఏప్రిల్ 23 మీడియా టుడే** ప్రభుత్వకార్యాలయాలచుట్టూతిరిగే తిప్పలకుస్వస్తి.ప్రభుత్వం అంటే ప్రజల కోసం.ప్రజల వద్దకే పాలన"అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలనశకానికితెలంగాణరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారంచుట్టారని నేలకొండపల్లి మండల పరిధిలోని రాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్. బోయిన వేణు. గురువారం నేలకొండపల్లి మీడియా టుడే ప్రతినిధికి తెలిపారు. శనివారం(ఈనెల 25) న రాయి గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం8గంటల నుండి మధ్యాహ్నం12గంటల వరకునిర్వహిస్తున్నట్లుచెప్పారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలాక్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించి నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రజా దర్బార్లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారని వేణు చెప్పారు. రెవెన్యూ, భూసమస్యలు,ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారని ఆయనచెప్పారు. ప్రతిఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన మంత్రి పొంగులేటికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాయిగూడెం,కేంద్రానికి రాయిగూడెం, అజయ్తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు నని వేణు చెప్పారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నిరసనలు

**- ప్రభుత్వంపై తీవ్ర Cylinder**




**వరంగల్ జిల్లా, బ్యూరో ఏప్రిల్ 23,మీడియా టుడే.** నర్సంపేట పట్టణ వ్యాప్తంగా మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ నర్సంపేట, దుగ్గొండి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కజొన్న పంట కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా వారిని రోడ్లపైకి నెట్టివేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి మండలానికి ఒకే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రచారానికి మాత్రమే పరిమితమైందని, ఇది సమస్యలకు శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. రైతులను నమ్మబలికే చర్యలుగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవానికి అవి తాత్కాలిక ప్రయత్నాలేనని పేర్కొన్నారు. క్వింటాల్కు రూ. 2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, కొనుగోలు ప్రక్రియలో స్పష్టత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం పరిమాణం, జిల్లాలో అంచనా దిగుబడి వంటి అంశాలపై సరైన ప్రణాళిక లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. అలాగే కొనుగోలు చేసిన పంటను నిల్వ చేయడానికి తగిన గోదాముల సదుపాయాలపై స్పష్టత లేకపోవడం రైతుల్లో అనిశ్చితిని పెంచుతోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులు కూడా రైతులను దోపిడీ చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు .రైతులకు న్యా యం చేయాలంటే ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి, పారదర్శక విధానంతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల బాధ్యతతో వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్టోరీ కొనసాగింపు:ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న పంట కోత దశకు చేరుకోగా, మార్కెట్ యార్డుల్లో రైతుల రద్దీ పెరుగుతోంది. సరైన ధరలు లభించకపోవడం, కొనుగోలు ఆలస్యం కావడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.రైతులు తమ పంటను అమ్మడానికి రోజులు గడపాల్సి వస్తోందని, రవాణా ఖర్చులు మరియు నిల్వ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తక్షణ జోక్యం అవసరమని రైతు సంఘాలు మరియు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నిరసనలతో జిల్లాలో రైతు సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# కార్మికుల రక్తంతో నడుస్తున్న పాలన

**రేవంత్ సర్కార్‌పై మండిపడ్డ వేముల మారయ్య!**

**ఫ్రీ బస్సు పథకంతో ఆటోలకు దెబ్బ**

**బెనిఫిట్లు లేక ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యల దారిలో... ప్రభుత్వం వెంటనే స్పందించాలి**



**ఉప్పల్, ఏప్రిల్ 23 (మీడియా టుడే ప్రతినిధి):**
రాష్ట్రంలో ప్రజా రవాణా కార్మికుల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకంతో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తూ జీవనోపాధి కోల్పోతున్నారని ఆయన విమర్శించారు. ఈ ప్రభావంతో పలువురు ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల పట్ల కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వేముల మారయ్య మండిపడ్డారు. వారికి రావాల్సిన బెనిఫిట్లు, ఆర్థిక సౌకర్యాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మెలకు దిగినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్లు తీవ్ర నిరాశలోకి వెళ్లి ఆత్మహత్యల దిశగా నెట్టబడుతున్నారని అన్నారు.ఈ పరిస్థితులకు పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సిందేనని వేముల మారయ్య స్పష్టం చేశారు. తక్షణమే ఆటో మరియు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు..

# G+3 నిర్మాణాలకు ఎవరి అండ

**అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాల**

**చట్టాలను లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు**

**ప్రజాప్రతినిధులు మౌనం దేనికి సమాధానం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్21 (మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, విద్యానగర్ ప్రాంతం ఇటీవల వేగంగా అభివృద్ధి చెందుతూ కార్పొరేట్ వ్యాపారాల కేంద్రంగా మారుతోంది. ఈ పరిణామాలతో భూముల ధరలు అమాంతం పెరగడంతో, అధిక లాభాల ఆశతో బహుళ అంతస్తుల నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయి. అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు, ముఖ్యంగా +ం3 నిర్మాణాలు నిర్మిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ అక్రమ నిర్మాణాలపై పలు వార్తలు వెలువడినా, చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు చెప్పినా, క్షేత్రస్థాయిలో మాత్రం ఎటువంటి మార్పు కనిపించడంలేదని స్థానికులు చెబుతున్నారు.పంచాయతీ సిబ్బంది కళ్లముందే నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**1/70 యాక్టులో నిర్మాణాలు చేపట్టవచ్చా.**

1/70 యాక్ట్ అమలులో ఉన్న గిరిజన ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తిగా నిషేధం కాకపోయినా, కఠిన నిబంధనలు వర్తిస్తాయి. గిరిజనులే తమ స్వంత భూమిపై వ్యక్తిగత అవసరాల కోసం ఇళ్లు నిర్మించుకోవచ్చు; అయితే గిరిజనేతరుల భాగస్వామ్యం, భూమి బదిలీ, లేదా కమర్షియల్ ప్రయోజనాల కోసం బహుళ అంతస్తుల (+ం2, +ం3) నిర్మాణాలు సాధారణంగా చట్టానికి విరుద్ధంగా పరిగణించబడతాయి.ఇలాంటి ప్రాంతాల్లో భారీ నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరు అవుతున్నాయి? లేక చట్టాన్ని ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి.గిరిజన చట్టాలు అమలు అవుతున్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నిబంధనలు పట్టించుకోవడంలేదా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.అధికారులు, సిబ్బంది గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా?

**అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు మౌనం దేనికి**

**స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరుతున్న ప్రజలు...**

గతంలో ప్రజాప్రతినిధులు లేరు,మరి ఇప్పుడు ప్రజాప్రతినిధులు ఉన్నారు మరి వారైనా ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేస్తారా లేదా అన్నది చూడాలి.ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉండటం వల్ల, ప్రజాప్రతినిధుల పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇకనైనా వారు స్పందించి సంబంధిత అధికారులను కట్టడి చేస్తారా, లేక ఈ వ్యవహారాన్ని అలాగే వదిలేస్తారా అన్నది ఇప్పుడు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.అసలు ఈ నిర్మాణాలకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్నది స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరయ్యాయా, లేక అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయా అనే అంశంపై అధికారుల నుంచి స్పష్టమైన వివరణ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు ఏ సమాధానం ఇస్తారో, వాస్తవ పరిస్థితిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నదాన్ని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి

**హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 (మీడియా టుడే)**
రేవంత్ సర్కార్ అమల్లోకి తెచ్చిన యూరియా యాప్ ను రైతు ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసినట్లు తెలిపారు. చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో నలుగురు రైతులు దాఖలు చేసిన పిల్ పై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ మేరకు రెండు వారాల్లో సమగ్ర కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టులో పిటిషనర్స్ తరఫున పాశం రవీందర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు యూరియా యాప్ ద్వారా రైతులు యూరియా సప్లయి చేయడాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతుల్లో అధిక శాతం మంది నిరక్షరాస్యులు. వీరిలో చాలా మంది దగ్గర స్మార్ట్ ఫోన్స్ లేవు. కొద్ది మంది వద్ద స్మార్ట్ ఫోన్ ఉన్నా యూరియా యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫోన్లో యాప్ ద్వారా బుక్ చేసుకొనే పరిజ్ఞానం లేదు. దీనివల్ల రైతులంతా వ్యవసాయ అధికారులపై, ప్రయివేట్ నెట్ సెంటర్లపై ఆధారపడాల్సిన దుస్థితి ఉన్నది. యూరియా యాప్ ద్వారా యూరియా బస్తాలు బుక్ చేయించుకోవాలంటే ఇతర సంస్థలపై రైతులు ఆధారపడి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తున్నది. అంతేకాకుండా రైతులంతా వారి వ్యవసాయ పనులను వదిలిపెట్టి యూరియా బస్తాల కోసం క్యూ లైన్లలో నిలుచోవాల్సిన దుస్థితి నెలకొంది. యూరియా కోసం రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట అంగోతు హాతీరాం నాయక్, మట్టపల్లి సైదులు, వేణుగోపాల్ రావు, పులి జగదీష్, హమీద్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం పేదల పక్షాన్నే పని చేస్తది

**మానాల మోహన్ రెడ్డి**



**నిజామాబాదు, ఏప్రిల్ 23: (మీడియా టుడే ప్రతినిధి)**
బాల్కొండ నియోజవర్గంలోని కమ్మర్పల్లి , వేల్పూర్ మండలంలోని కోన సముందర్, లక్కోరా , నర్సాపూర్ గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మనలా మోహన్ రెడ్డి , లబ్ధిదారులు రేఖ భూమేశ్వర్ విజయ లక్ష్మి,మండల వాణి శేఖర్,పుష్ప మల్కాయ్య ల ఇందిరమ్మ గృహ ప్రవేశలలో పాల్గొన్నారు. నర్సాపూర్ గ్రామపంచాయతీలో నర్సాపూర్ గ్రామ సర్పంచ్ లతా శేఖర్ ఉపసర్పంచ్ రాజకుమార్ , పాలకవర్గం మానాల మోహన్ రెడ్డి ని ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్బంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యంగా ప్రతి నిరుపేదకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణానికి సహకరిస్తామని చెప్పినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకుంటూ ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నూతనంగా ఇల్లు నిర్మాణానికి సహకరించి బాల్కొండ నియోజకవర్గంలో కూడా 3500 పనులు ప్రారంభించి పూర్తయిన ఇండ్లకు గృహప్రవేశానికి రావడం చాలా సంతోషంగా భావిస్తున్నాం ఎందుకంటే గతంలో పదియెలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉండడానికి ఇల్లు లేని సందర్భంలో అక్కడక్కడ కొన్ని ఇల్లు తప్ప ఎక్కడ నిర్మించలేరు కానీ ఈరోజు ప్రతి ఒక్కరికి వారి కలని నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ఈ నియోజవర్గంలో ఇల్లు నిర్మించుకున్నటువంటి లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఇల్లు నిర్మించుకోవాలంటే ఇంట్లో పెద్ద అన్నగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు లబ్ధిదారుల మాటల్లో ఆనందాన్ని చూస్తున్నాంఅన్నారు. కాబట్టి కచ్చితంగా ఈ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తది త్వరలోనే మళ్లీ ప్రతి నియోజకవర్గంలో 3500 కేటాయించి మరొక 3500 కుటుంబాలకు అవకాశాన్ని కల్పిస్తున్నాం అందుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మహేష్ కుమార్ గౌడ్ కి సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలెపు నరసన్న ఏఎంసీ చైర్మన్ , సంకట రవి , మండల ప్రెసిడెంట్, వేల్పూర్ మండల ప్రెసిడెంట్ నర్సారెడ్డి,లక్కోరా సర్పంచ్ దాసరి అపర్ణ రాజేశ్వర్, ఉప సర్పంచ్ ఆత్మరం బస్సాపురం లత శేఖర్ , సర్పంచ్ నర్సాపూర్, కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 23, 2026:**
వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల భూ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం దిశగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని కన్నెపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కన్నెపల్లి మండల తహసిల్దార్ రామచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, కార్యాలయ పరిధిలో జరిగిన రిజిస్ట్రేషన్ల రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో మూత్రశాలలో నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చేపడుతున్న చర్యలలో భాగంగా జిల్లాలోని పాఠశాలలలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నెన్నెల, తాండూర్ మండలాల తహసిల్దార్ల కార్యాలయాలను సందర్శించి ఆయా మండలాల తహసిల్దార్లు శ్రీనివాస్, జ్యోత్స్న లతో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించి పరిష్కార ప్రక్రియ ప్రభుత్వా నబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారు వచ్చిన కారణాలను తెలుసుకొని దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల జూనియర్ కాలేజ్‌లో ఘనంగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్

ఈరోజు తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల జూనియర్ కాలేజ్ (బాయ్స్--1)లో ఘనంగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రాములు సర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయంగా మాట్లాడారు. స్కూల్‌లో అందిస్తున్న ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం గురించి సమగ్రంగా వివరించారు.విద్య అనేది జీవితాన్ని మారుస్తుంది, భవిష్యత్తును నిర్మిస్తుంది అనే విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అలాగే 2026--2027 విద్యా సంవత్సరానికి కొత్త అడ్మిషన్ల కోసం సహకరించాలని, ఈ మంచి విద్యా అవకాశాన్ని ఇతర విద్యార్థులకు కూడా తెలియజేయాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన తరగతి టాప్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం ద్వారా వారి కృషిని అభినందించారు. ఇది ఇతర



విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్కూల్ కోఆర్డినేటర్ జాకిర్, PET అజీజ్, సిబ్బంది రమేష్ రెడ్డి, విఠల్ రెడ్డి, అనంత్ రాజ్, ప్రసాద్, నవనీత, అక్బర్, బుజమ్మ. ఆస్రా సుల్తానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా, ప్రేరణాత్మకంగా ముగిసింది.


## ఎం.పియు పిఎస్ పాఠశాలకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చేయూత



**జనగామ జిల్లా?కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్23:**

మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఎంపియు పిఎస్ విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేసేందుకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక డెస్క్‌టాప్ కంప్యూటర్‌ను వితరణగా అందజేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ వితరణకు ప్రత్యేక కృషి చేసిన ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు మరియు తమ సొంత గ్రామానికి కంప్యూటర్ అందేలా చొరవ తీసుకున్న వల్లూరి నరేష్ పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నవీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యాభివృద్ధికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు వల్లూరి నరేష్ అందిస్తున్న ఈ సహకారం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.

## ఘనంగా బోరంచ నల్ల పోచమ్మ జాతర నిర్వహించాలి: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** బోరంచ గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులకు సూచించారు.మానూర్ మండల పరిధిలోని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఏడు వారాల జాతర మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతర ప్రారంభోత్సవంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 23 నుంచి జూన్ 4 వరకు జరిగే ఈ ఏడు వారాల జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా మాత్రమే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. అందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.జాతర సమయంలో తాగునీరు, నీడ, పారిశుధ్యం వంటి కనీస వసతుల్లో లోటు లేకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు మరియు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బోరంచ నల్ల పోచమ్మ జాతర మన ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మల్లప్ప ఆలయ కమిటీ చైర్మన్, కురుమ బీరప్ప సర్పంచ్, కరీం ఉప సర్పంచ్, దిలీప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం బ్రహ్మయ్య

**నేలకొండపల్లి ఏప్రిల్ 23 మీడియా టుడే**



నేలకొండపల్లి మండలపరిధిలోని చెరువుమాదారం గ్రామానికిచెందిన శ్రీమతిడ శ్రీ షేక్ జబ్బార్ కుమార్తె (చష్మీ వెడ్స్ మహ్మద్ తాజుద్దీన్ ఖురేషి) వివాహం సూర్యాపేట జిల్లాకోదాడ పట్టణ సమీపంలోని శ్రీరంగాపురం ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది.ఈ వివాహానికి హాజరై వధూవరులను నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుఉన్నం బ్రహ్మయ్య.ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్ నాగబండి శ్రీనివారావు. చెరువు మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండలనాయకులు షేక్ హుస్సేన్, తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్, ఎస్ డి .మస్తాన్, టీ.లింగస్వామి,సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, కాసాని వెంకటేష్,సిద్దయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 23, 2026:**

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూమి అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణ పరిధిలో ఏర్పాటు చేస్తున్న లే అవుట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ పనులను ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ, ఉద్యానవనం, ఖాళీ స్థలం వంటి మౌలిక సదుపాయాలను ప్రామాణికంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. లేఅవుట్ ఆమోదంలో రికార్డులను సక్రమంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని, అనుమతుల ప్రకారం మాత్రమే అభివృద్ధి పనులు కొనసాగించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి-అజయ్ పథకంలో ఎంపికైన మండలంలోని కత్తెరసాల గ్రామపంచాయతీ పరిధిలోని కత్తెరసాల, నర్సక్కపేట్, పాగేపల్లి గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్ లతో కలిసి పర్యటించారు. గ్రామాలలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి కాలువల శుభ్రత, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పగటి వేళల్లో వీధి దీపాలు వెలుగడాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి--అజయ్ పథకం కింద ఎస్. సి. కాలనీలో ప్రతిపాదించిన మురుగు కాలువల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, కాలనీలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించిన దెబ్బతిన్న పైపుల కారణంగా నిలిచిపోయిన నీటి ట్యాంకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. నర్సక్కపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల సరిహద్దు సమస్యపై పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎరువుల దుకాణం తనిఖీలో ట్రేడ్ లైసెన్స్ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి, వెంటనే బకాయిలను చెల్లించాలని యజమానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి చెన్నారావుపేటలో అద్భుత నిదర్శనం

### హనుమాన్ స్వాములకు మహమ్మద్ రఫీ కుటుంబం అన్నదానం

**వరంగల్ జిల్లా,బ్యూరో ఏప్రిల్ 23,మీడియా టుడే.**

మత సామరస్యానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచే సంఘటన చెన్నారావ ుపేటమండలంలో చోటుచేసుకుంది. స్థానికంగా నివసిస్తున్న మహమ్మద్ రఫీ మరియు ఆయన కుటుంబ సభ్యులు కలిసి హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది స్వాములకు స్వయంగా భోజనాన్ని ఏర్పాటు చేసి, వినయంతో సేవ చేశారు. మత భేదాలను పక్కనబెట్టి, సోదరభావంతో ఈ సేవ చేయడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, మహమ్మద్ రఫీ కుటుంబం చేసిన ఈ సేవ నిజమైన మానవత్వానికి ప్రతీక అని కొనియాడారు. మతం కంటే మనుషుల మధ్య ప్రేమ, గౌరవం ముఖ్యమని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. విభిన్న మతాలకు చెందిన వారు కలిసి సత్సంబంధాలను కొనసాగించడం ద్వారా శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొంటుందని తెలిపారు.స్టోరీ



కొనసాగింపు:ప్రస్తుత కాలంలో మతపరమైన విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో చెన్నారావుపేటలో జరిగిన ఈ కార్యక్రమం ఆశాజనక సంకేతంగా భావిస్తున్నారు. యువతకు ఇది ఆదర్శంగా నిలిచి, సమాజంలో సానుకూల మార్పులకు దారితీయాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఆనందం, గర్వభావం వ్యక్తమవుతుండగా, మహమ్మద్ రఫీ కుటుంబం చేసిన సేవ అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### గోపాలరావుపల్లెలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో పరిశీలన

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారుతంగళ్లపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఎంత ధాన్యం వస్తుందని, గన్ని బ్యాగ్స్ పై నిర్వాహకులను ఆరా తీశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. హమాలీలు ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో అన్ని వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ తో శుభ్రం చేయించాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని వసతులు కల్పించాలని



సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రానున్న సీజన్ లో రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏపీఎం, ఏవో తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి

### నర్సంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.**



ఆత్మహత్యాయత్నం చేసుకున్న నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు, పార్టీ శ్రేణులు కలిసి భారీగా ధర్నా నిర్వహించారు. వరంగల్ రోడ్డు చౌరస్తాలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది.ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సమ్మె చేస్తున్న కార్మికులపై ఒత్తిడి తీసుకురావడానికి తాత్కాలిక డ్రైవర్లను వినియోగించడం వంటి చర్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.శంకర్ గౌడ్ వంటి సంఘటనలు కార్మికుల ఆవేదనకు ప్రతిబింబమని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి సమ్మెకు ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఎప్పుడూ అండగా నిలుస్తామని, అవసరమైతే మరింత పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.స్టోరీ కొనసాగింపు:నర్సంపేటలో జరిగిన ఈ ధర్నాకు ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లడించారు. జీతాలు, పని భారం, భద్రత వంటి అంశాలపై తమకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు. కార్మిక సంఘాలు కూడా ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని కోరుతున్నాయి.ఈ ఘటనతో ఆర్టీసీ కార్మికుల సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.ప్రస్తుతం నర్సంపేటలో పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతుండగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు

## - హామీలు నెరవేర్చాలని డిమాండ్



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 23,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల పక్షాన ఉంటామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను నిలబెట్టుకోలేదని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో ప్రభుత్వం కేబినెట్ సమావేశాల పేరుతో కాలయాపన చేస్తోందని అన్నారు. గతంలో పీఆర్సీ విషయంలో ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని గుర్తుచేశారు.ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పేర్కొంటూ, గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం రెండూ కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. ముఖ్యంగా కార్మికులు కోరుతున్న కీలక డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ప్రధాన డిమాండ్లు: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించడం పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ (PRC) అమలు కార్మిక సంఘాల పునరుద్ధరణ, గుర్తింపు ఎన్నికలు నిర్వహించడంప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమం మరింత తీవ్రం అయ్యే అవకాశముందని హెచ్చరించారు .నర్సంపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరకాలని నినాదాలు చేశారు. బీజేపీ తరపున కార్మికుల పోరాటానికి అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కుంభం కోమల్ రెడ్డి, మల్యాల వినయ్ కుమార్, జుర్రు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేవైఎం నాయకులు, పట్టణ ఉపాధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు కూడా హాజరయ్యారు.ఈ పరిణామాలతో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు రాజకీయ మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో, సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం ఆసక్తికరంగా మారింది.

# దళితరత్న అవార్డు గ్రహీతకు చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ ఆత్మీయ సన్మానం

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 23

గత20సంవత్సరాలుగా విద్యార్థి దశ నుంచి సమాజంలో సామాజిక హక్కుల కోసం పనిచేస్తూ దళిత ఉద్యమాల్లో పోరాటం చేస్తూ ఇటీవల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదిగా దళిత రత్న అవార్డు పొందిన దేవని రమేష్ మాదిగ ఈసందర్భంగాచిన్నంబావి మండల మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ మాట్లాడుతూ నామిత్రుడు శ్రేయోభిలాషి దేవని రమేష్ కి దళితరత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటూయువతకుమీరుఒకఆదర్శంగాఉండాలనికోరుకుంటున్నానని తెలిపారు..అనంతరం చిన్నంబావి మండల సర్పంచ్ పసుపుల రంజిత్ , చిన్నంబాయి మండలం ఉప సర్పంచ్ బిచ్చన్న శాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చిన్నంబాయి మండల మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ చిన్నంబావి మండలం ఉప సర్పంచ్ బిచ్చన్న ఎమ్మార్పీఎస్



గ్రామ అధ్యక్షులు డి ఎన్ సహదేవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులుకాకనూరి రామకృష్ణచిన్నంబావిగ్రామనాయకులు వేణు సీనియర్ నాయకులు దేవని హోటల్ రాముడు మాదిగ బండారు ఉమేష్ చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ బెక్కెం గ్రామకమిటీనాయకులు డీఎన్ రాముమాదిగ బోరెల్లి రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 23:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పిస్తూ విద్యారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం రోజు మండల కేంద్రంలో నీ మోడల్ స్కూల్, యుపిఎస్ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవం లో ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులను కల్పిస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ బుక్ లను అందిస్తూ ప్రోత్సహిస్తు ఉందాన్నారు. మోడల్స్ స్కూల్ లో ఉత్తమ ఫలితాలను రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినదించారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చేతుల మీదుగా ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపారు. యూపీఎస్ కొడకండ్ల లో చిన్నారులకు గ్రాడ్యూషన్ డే నిర్వహిం చడం చాలా సంతోషమని ప్రభుత్వ పాఠశాలను సంరక్షించు కుందామని సూచించారు. అనంతరం విద్యార్థులకు మెడల్ లను, బహుమతులను , ప్రోగ్రెస్ రిపోర్ట్ లను అందించారు . వేసవి సెలవులు విద్యార్థుల ను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్న, వార్డు సభ్యులు వంశీకృష్ణ, దోర్నం ప్రభాకర్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గద్వాల ఆర్యవైశ్యులు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 23**


జోగులాంబ గద్వాల జిల్లా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నివాసానికి చేరుకొని సన్మానించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు మాట ఇచ్చిన సందర్భంలో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించేందుకు ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్పర్సన్ గా కల్వ సుజాతను నియ మించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశు ్యలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపడం జరుగు తుందన్నారు.ఆదివారం శ్రీ వాసవి మాత జయంతిని ప్రభుత్వము అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసినందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో అధికారులు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణంలోని వివిధ సంఘాల చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ భగీరథ మహర్షికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి

## జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23**

శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు



కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ పాఠశాలకు విద్యార్థి ఎంపిక

## గ్రామంలో హర్షం



**నారాయణఖేడ్:** మండలంలోని అనంతసాగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కొండా పార్థసారథి సైనిక్ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక కావడం గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొల్పింది.ఐదవ తరగతి చదువుతున్న పార్థసారథి కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లోని సైనిక్ పాఠశాలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు సన్మానించారు. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయాన్ని అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, జాదవ్ కాశీనాథ్, దుర్గం పండరి, పుప్పాల గంగా మోహన్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు ఎన్నికలలో 99 ఏళ్ల వయసులో నిర్భయంగా ఓటు వేసి అందరికి ఆదర్శం అయిండు

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనది**

**.ముఖ్యంగా వృద్ధులు (సీనియర్ సిటిజన్లు)**

**ఓటు హక్కును వినియోగించుకోవడం**


**ప్రజాస్వామ్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది.**

**ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం**

**, పౌరులకు రాజ్యాంగం కల్పించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం**

**ఓటు హక్కును నిర్భయంగా, బాధ్యతాయుతంగ**

**వినియోగించుకోవడం ప్రతి పౌరుడి పవిత్రమైన విధి.**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 23:**

99 ఏళ్ల వయసులో,మన దేశం తన గొంతును వినిపించడం నేను చూశాను – ఈ రోజు,నేను నా గొంతును వినిపించాను.నేను మొదటిసారి 1946లో వైద్య విద్యార్థిగా ఉన్నప్పుడు ఓటు వేశాను.ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, మనం వదిలి వెళ్లే భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా.మీ ఒక్క ఓటుకు విలువ ఉంది. బయటకు రండి. నిలబడండి. లెక్కలోకి రండి అని ఐతీ.హెచ్. వి. హండే ట్విట్టర్ లో అన్నారు. హండే గారు ఐదుసార్లు శాసనసభ్యుడిగా, ఎంజీఆర్ మంత్రివర్గంలో రెండుసార్లు ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. డాక్టర్ బీసీ రాయ్ పురస్కార గ్రహీత. కంబ రామాయణాన్ని ఆంగ్ల వచనంలోకి అనువదించారు. రాజాజీ అంబేద్కర్ జీవిత చరిత్రను రచించారు.ఐతీ.హెచ్. వి. హండే ట్వీట్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి ఇలా అన్నారు "చాలా ముఖ్యమైన సందేశం! గరిష్ట సంఖ్యలో యువత ఓటు వేసి మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తారని ఆశిస్తున్నాను."

# భక్తుల సౌకర్యార్థం సరస్వతి అంత్య పుష్కరాల పనులను వేగవంతంగా చేసి నిర్ణయిత గడువు లోపు పూర్తి చేయాలి!

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23**

:భక్తుల సౌకర్యార్థం సరస్వతి అంత్య పుష్కరాల పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో అంత్య సరస్వతి పుష్కరాలు ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు చేపట్టిన పనుల పురోగతిని రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పీఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ప్రణాళిక, రవాణా, పర్యాటక, అగ్నిమాపక అధికారులతో సమీక్షించారు.ముఖ్యంగా కాలేశ్వరంలో సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఘాట్ సిద్ధం చేయడం, షట్టరింగ్ పనులు మరియు స్టాంప్డ్ కాంక్రీట్ వేయడం కొనసాగుతున్నాయని వేగం పెంచాలని సూచించారు. పేవర్ బ్లాక్స్ వేసే పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, రవాణా తదితర అన్ని ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. భక్తులుస్నానాల ంఆచరించేందుకు షవర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిషిత డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్

**కోదాడ, ఏప్రిల్ 23 (మీడియా టుడే)-:**

కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామంలో సర్పంచ్ పాలకీ సురేష్ ఆధ్వర్యంలో రిషిత డాన్స్ అకాడమీ వారు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారని జాతీయ ఉత్తమ డాన్స్ మాస్టర్ బ్రహ్మశ్రీ సత్య చారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల కోదాడ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## అనాసాగరంగ్రామపంచాయతీ సర్పంచ్.బొడ్డురాంబాబుకృషితోమంజూరైన2వ మంచినీటిబోర్లు స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ అధికారులు

### మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన రాంబాబు



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు. ఇటీవలరాష్ట్రరెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని స్వయంగా కలిసి అనాసాగరం లోని దళిత స్మశాన వాటికలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. దీంతోపాటు రైతులు కూలీలు పొలాలకు వెళ్ళినప్పుడు మంచినీటి కొరత తీవ్రంగా ఉండటంతో తాళ్ల బ్రిడ్జి వైపుఒ కమంచినీటిబోర్. కావాలనిమంత్రి క్యాంపు కార్యాలయం తో పాటుఇటీవలమ ంత్రినేలక ొండపల్లిమండలపర్యటనకువచ్చినప్పుడు రాంబాబు ఈ సమస్యలను ఆయనదృష్టికి తీసుకవెళ్లడంతో మంత్రిపొంగు లేటివెంటనేస్పందించిరెండుమంచినీటిబోర్లుమంజూరుచేశారనిరాంబాబుచె ప్పారు. ఈమేరకుగురువారంబోర్. పాయింట్లానుపరిశీలించేందుకుడిఇ ఓం ప్రకాష్. ఏ ఈ భవాని అనాసాగరం వచ్చి రెండు చోట్ల బోర్ పాయింట్లు పరిశీలించారు. అధికారుల వెంటగ్రామపం చాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎస్.కె.మదర్సాహెబ్,అనాసాగరం గ్రామపంచాయతీ కార్యదర్శి చట్టు.వీరభద్రం,అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి వెంకటనారాయణ తదితరులు ఉన్నారు

## వాసవి మాత జయంతిని ప్రభుత్వ పండగల నిర్వహించడం అభినందనీయం - ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 23:**



ఆర్యవైశ్య కుల దైవమైన వాసవి మాత జయంతిని ప్రభుత్వ పండగల అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వాసవి మాత త్యాగశీలి అని, ఆమె యొక్క త్యాగాన్ని భావి తరాల వారికి తెలియజెప్పడం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి జయంతిని ప్రభుత్వ పండగల నిర్వహించే విధంగా జీవో విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. అందుకు కృషి చేసిన ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతను కూడా ఆయన అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్యులకు సుముచిత స్థానం ఉంటుం దన్నారు.వాసవిమాత జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం- ఆర్యవైశ్య సంఘం నాయకులురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వాసవిమాత జయంతిని ప్రభుత్వ పండుగల నిర్వహించే విధంగా జీవో విడుదల చేయడం గొప్ప విషయమని, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత చేసిన కృషిని సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు మునిగాల మాణిక్ ప్రభుగుప్త, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటగిరి సతీష్, ఖేడ్ పట్టణ అధ్యక్షులు దారం క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వీరేశలింగం, కోశాధికారి నగేష్, వాసవిక్లబ్ అధ్యక్షులు సాయిబాబా, అవోపా అధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు ఆత్మకూరి రాజు, వాసవిక్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ భూషణం, సాయి, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు భూపాల్ రెడ్డి

### కాళేశ్వరం అంశంపై విమర్శలు - ఆర్టీసీ సమ్మెకు మద్దతు



**నారాయణఖేడ్:**
కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శించారు. గురువారం ఖేడ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిపిందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం నిజాలు గుర్తించి, దెబ్బతిన్న రెండు పిల్లర్లకు మరమ్మతులు చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఖేడ్‌లో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తన మద్దతు ఉంటుందని భూపాల్ రెడ్డి ప్రకటించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు నగేష్, సర్పంచ్‌లు వెంకటేశం, గణపతి, రాజునాయక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె పోతు గొంతు కొరికిన ఊరకుక్కలు

### - త్రుటిలో తప్పిన ప్రాణాపాయం - శస్త్ర చికిత్సతో ప్రాణాలు పదిలం



**కోదాడ, ఏప్రిల్ 23 (మీడియా టుడే)-:** చిలుకూరు మండలం దూదియాతండ గ్రామానికి చెందిన గుగులోతు సానా రెండు గొర్రెపోతులు పెంచుకుంటునారు. రాత్రి దొడ్లోకి పంపిన గొర్రె పోతు ఉదయం చూసేసరికి , గొంతులో కుక్కలు కొరకడంతో తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న గొర్రెపోతును చూశారు. వైద్యం కోసం గురువారం ప్రాంతీయ పశువైద్యశాల కోదాడ తీసుకు రాగా గొర్రెపోతు గొంతు గాయాన్ని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ అత్యవసరశస్త్రచికిత్స నిర్వహించారు. కుక్క పన్ను గొంతు ద్వారా ప్రయాణించే అతి పెద్ద రక్తనాళానికి తగలడం తో అది ఎర్రగా కంది వాచిపోయింది. చుట్టూ నరాలు కండరాలు చిందరవందరగా చిరిగి కారిన రక్తం గడ్డలు కట్టుకుపోయింది. ఏమాత్రం రక్తనాళానికి కుక్క పన్ను దిగినా వెంటనే ప్రాణాలు పోయేటివని గుర్తించిన అసిస్టెంట్ డైరెక్టర్ శస్త్ర చికిత్సా సమయంలో ఏమాత్రం బ్లేడ్ తగిలినా రక్తనాళానికి గాయం అయితే వెంటనే ప్రాణం పోయే ప్రమాదం ఉండడంతో అతి జాగ్రత్తగా గాయానికి కుట్లు వేసి గొంతుని సరిచేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అనంతరం మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు రాత్రి వేళల్లో పశువుల కొట్టాల్లోకి కుక్కలు చొరబడకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ఏమాత్రం అలికిడి అయినా వెంటనే పశువులపాకను సందర్శించాలని, లేని పక్షంలో విలువైన పశువుల ప్రాణాలు కుక్కలకు బలవుతాయని అన్నారు. శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, కర్ణ, రాజేష్ పాల్గొన్నారు

# రైతు సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**కోదాడ, ఏప్రిల్ 23 (మీడియా టుడే)-:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగు రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావురైతులకు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణంలో రైతు సంఘం రాష్ట్ర మహాసభల జయప్రదం చేయాలని రైతు సంఘం జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై నిరంతరం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని ఎన్నికల ముందు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో ఏప్రిల్ 23 24 25 తేదీల్లో రాష్ట్ర మూడవ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను నిర్వహిస్తారని ఈ యొక్క మహాసభలకు ఆలిండియా రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని దీనికి రాష్ట్రంలో ఉన్న రైతులు రైతు సంఘం నాయకులు హాజరుకావాలని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



దేవరం వెంకటరెడ్డి షేక్ సైదా జిల్లా కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు సిఐటియు పట్టణ కార్యదర్శిఎం ముత్యాలు శర్బంధన్ రెడ్డి సత్తిరెడ్డి వెంకన్న వీరబాబు ఉపేందర్ శ్రీనివాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# చదువు పేదరికం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు కాదు

### -కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి"

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23** :చదువుకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు కాదని,కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లితండ్రులకు అలాగే మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుండి 26వ తేది వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి సంక్షేమ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోను రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిటీడబ్ల్యూఓ నాగసాగర్, ఎంపిడిఓ బాబు, సర్పంచ్ పవిత్ర, ప్రిన్సిపాల్ తదితరులుపాల్గొన్నారు.

# భైరవునిపల్లి గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతర

### గజ్జలలాగులతోయాదవసోదరులనృత్యాలతో సందడి

**నేలకొండపల్లి ఏప్రిల్ 23 మీడియా**
నేలకొండపల్లి మండలపరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఈ వేడుక ఈసారి మరింత కోలాహలంగాసాగింది. గ్రామంలోని పురవీధులన్నీ భక్తుల రాకతో, ఆధ్యాత్మిక చైతన్యంతో సందడిగా నెలకొంది. యాదవ సోదరుల సాంప్రదాయ వేషధారణ అయినఒంటిపై రంగురంగుల దుస్తులు,కాళ్లకు గజ్జల లాగులు ధరించి,చేతిలో కర్రలుపట్టి వారుచేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. డప్పు వాయిద్యాల తీన్మార్ దరువులకు అనుగుణంగా గజ్జల సవ్వడి చేస్తూవారుఆడుతుంటే, గ్రామంలోనివీధులన్నీ మారుమోగాయిఈఆటపాటలను చూసేందుకు గ్రామస్థులు ప్రజలు సైతం పెద్ద ఎత్తునతరలివచ్చారు. మహిళలు కొత్త బట్టలుధరించి, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికినైవేద్యాలుసమర్పించారు .పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గ్రామంలోనిపశు సంపద అంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూగంగమ్మ తల్లికిప్రత్యేకపూజలునిర్వహించారు. యాదవ సంఘం ప్రతినిధులు అమ్మవారికిపట్టువస్త్రాలుసమర్పించి మొక్కులుతీర్చుకున్నారు. జాతర సందర్భంగా భైరవునిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



బంధుమిత్రుల రాకతో ఇళ్లన్నీ సందడిగా మారాయి. ఎటు చూసినా భక్తి పాటలు, డప్పుచప్పుళ్లతోగ్రామంఆధ్యాత్మిక శోభనుసంతరించుకుంది. యువకులు, చిన్నపిల్లలు ఈ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని జాతరను జయప్రదం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో నే కాళేశ్వరం పడావు.. బత్తినిసంపత్ గౌడ్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23 :**
రాజకీయ కక్షసాధింపుతోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను పడావు పెట్టీ రైతుల ఉసురు పోసుకుంటున్నారని చొప్పదండి బిఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు బత్తిని సంపత్ ఆరోపించారు. గురువారం



విలేకరుల తో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై హైకోర్ట్ ఇచ్చిన తీర్పు ను బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు. రాజకీయ కక్ష సాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి ఈ తీర్పు ఒక చెంప పెట్టనీ పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన న్యాయవ్యవస్థ పట్టించుకుంటుందని ఈ తీర్పు తో మరోసారి రుజువు అయ్యిందన్నారు. తక్షణమే కుంగిన రెండు పిల్లలను సరి చేసి రైతుల కు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెడ్డీస్ కళ్యాణ మండపం శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**మణుగూరు,ఏప్రిల్23(మీడియా టుడే):**
రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్––తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించనున్న రెడ్డీస్ కళ్యాణ మండపానికి గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక సముచిత వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమాజ ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపం ఒక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో నిర్మించాలని ఆకాంక్షించారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి సి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న , సమాఖ్య ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చార్ధం యాత్రకు వెళ్ళే యాత్రికులు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23:**
చార్ధామ్ యాత్రకు వెళ్లే యాత్రికులు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చార్ధామ్ యాత్రలోని పుణ్యక్షేత్రాలు సముద్ర మట్టానికి 2700 మీటర్లకు పైబడిన హిమాలయ ప్రాంతాలలో ఉన్నందున,అక్కడి తీవ్ర చలి, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తక్కువ గాలి పీడనం వంటి పరిస్థితులు యాత్రికుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. యాత్రకు ముందు యాత్రికులు తప్పనిసరిగా శారీరకంగా మరియు వైద్యపరంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 55 సంవత్సరాల పైబడిన వారు, గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బసం, రక్తపోటు,మధుమేహం వంటి సమస్యలు ఉన్న వారు వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహా మేరకు మాత్రమే యాత్రకు వెళ్లాలని తెలిపారు. యాత్ర సమయంలో వెచ్చని దుస్తులు,వర్షపు రక్షణ సామగ్రి, అవసరమైన మందులు, పల్స్ ఆక్సిమీటర్,థర్మామీటర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరికరాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. రోజుకు కనీసం 2 లీటర్ల నీరుత్రాగడం, పోషకాహారం తీసుకోవడం,శ్వాసవ్యాయామాలు చేయడం అవసరమని తెలిపారు. యాత్రలో ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మైకం,వాంతులు,అధిక చలి వంటిలక్షణాలుకనిపించినట్లయితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. యాత్ర మార్గంలో ఏర్పాటు చేసిన వైద్య సహాయ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా



ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,అధిక బరువు ఉన్నవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యాత్ర సమయంలోమద్యం,ధూమపానం, నిద్ర మాత్రలు, అధిక కాఫీన్ పానీయాలు తీసుకోవడం నివారించాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 104 హెల్ప్‌లైన్నంబర్‌నుసంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యాత్రికుల భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అందరూ మార్గదర్శకాలను పాటించి సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ, ఏప్రిల్ 23 (మీడియా టుడే)–:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన వచ్చి – రెండు సంవత్సరాలు పూర్తయింది ఆర్టీసీ సిబ్బంది రెండున్నర ఏళ్లుగా ఓపిక పట్టి ఈరోజు సమ్మెకు దిగాల్సి పరిస్థితి వచ్చిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలిచి తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న పొన్నం ప్రభాకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే కార్మికులు అడుగుతున్నారు. ఆర్టీసీ ప్రైవేట్ పరం అయ్యే పరిస్థితివచ్చిందన్నారు .మేధావులు ఏం చేస్తున్నారు, కోదండరామిరెడ్డి లాంటి వ్యక్తులు ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మాట్లాడకపోవడం బాధాకరం పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య విభేదాలు ఎందుకు ఉన్నాయి , మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పెట్టి ఆర్టీసీ సిబ్బంది పై ఒత్తిడి పెంచారు. అలాగే పక్క రాష్ట్రం అయినా ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. అలాగే ఇక్కడ ఎందుకు చేయరు దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. గతంలో ఆర్టీసీ సంస్థకు రావలసిన 200 కోట్ల చెక్కు ఇచ్చారు. దానికి దిక్కు లేదు రేవంత్ ఇచ్చిన చెక్ ఇప్పటికి చెల్లలేదు గతంలో మా బి.ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన బస్సులే జెండా ఊపి ప్రారంభిస్తున్నారు. సర్వీస్ అయిపోయిన బస్సులు తీసివేసి కొత్త బస్సులు తేవాలి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామంటే కార్మికులు ఎందుకు సమ్మె చేస్తారు. కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోతే ఆర్టీసీ సమ్మెకు బీ ఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఉంటుంది పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సులు బంద్ ఖేడ్‌లో ఆర్టీసీ సమ్మెతో ప్రయాణికుల ఆందోళన



**నారాయణఖేడ్:**
తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు కూడా కొనసాగడంతో నారాయణఖేడ్‌లో బస్సు సర్వీసులు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఖేడ్ డిపోలో కార్మికులు విధులకు హాజరు కాకుండా సమ్మెలో పాల్గొనడంతో ఎక్కువ శాతం బస్సులు నిలిచిపోయాయి. డిపో పరిసర ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారిపై కార్మికులు ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో బస్సులు నడిపేందుకు ప్రయత్నించగా, కార్మికులు అడ్డుకొని బస్సుల ముందే నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకొని జేఏసీ నాయకుడు నెహ్రూను అదుపులోకి తీసుకొని, కార్మికులను రోడ్డుపై నుంచి పక్కకు తరలించారు. బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర ప్రయాణాల కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో వాహనదారులు రెట్టింపు చార్జీలు వసూలు చేసినట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖేడ్ డిపోలో మొత్తం 54 సర్వీసులు ఉండగా, కేవలం 9 హైర్ బస్సులు మాత్రమే నడిచాయి. హైదరాబాద్‌కు 3, కంగ్టికి 3, జహీరాబాద్‌కు 3 సర్వీసులు నడిపినట్లు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం నుంచి సర్వీసుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు చిరంజీవి తదితరులు డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ, వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు నెహ్రూ, కాన్షీరాం, మోహన్, బీరప్ప, రాజు, గోపాల్, స్వామి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎస్సై రఘుపతికి ఘన వీడ్కోలు

## - ప్రజల నుంచి కృతజ్ఞతాభినందనలు




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 23, మీడియా టుడే.**
ఖానాపూర్ మండలంలో విధులు నిర్వహించిన ఎస్సై రఘుపతి బదిలీపై వెళ్లడంతో స్థానికులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి. అజహర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, రామస్వామి తదితరులు మాట్లాడుతూ, రఘుపతి తన విధుల్లో క్రమశిక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటంలో ఆయన చూపిన కృషిని అభినందించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పిన అధికారిగా రఘుపతి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన సేవలు ఖానాపూర్ ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో కూడా ఇదే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు మరియు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసాధ్యమైన పనిని సాధించడానికి నిదర్శనం "భగీరథుడు"

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ మీడియా టుడే,ఏప్రిల్ 23, 2026:**
నిరంతర ప్రయత్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సాధించవచ్చు అని చూపిన మహనీయుడు భగీరథుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా చూపిస్తామని, తరాలు మారిన భగీరథుడు సాధించిన విజయాన్ని స్మరిస్తూ ఉంటామని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని, భగీరథుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై వృత్తి పరమైన వార్తలు రాస్తే కేసులు నమోదు చేయవద్దని ఎస్పీకి వినతి పత్రం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 23**
సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులపై కేసుల నమోదు విషయమై గురువారం రోజు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే గారిని కలిసి వినతిపత్రం ఇవ్వనైనది జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులపై కేసులు నమోదు చేసే ముందు తప్పకుండా జర్నలిస్ట్ సంఘాలను ప్రెస్ క్లబ్ బాధ్యులను సీనియర్ జర్నలిస్టులను సంప్రదించాలని అక్రమ వ్యవహారాలలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడానికి ఏ రకమైన అభ్యంతరం లేదని అయితే వృత్తిపరమైన వార్తలు రాసిన జర్నలిస్టులపై కక్షతో కేసులు నమోదు చేయవద్దని విన్నవించడం జరిగింది . ఇటీవల పోలీసులు జర్నలిస్టులపై నమోదు చేసిన కేసులపై ఎస్పీ గారిని జోక్యం చేసుకొని వ్యక్తిగతంగా విచారణ జరిపి జర్నలిస్టులకు తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది పోలీసులు జర్నలిస్టుల వ్యవహారంలో తగిన సహకారం అందించాలని పోలీసులు జర్నలిస్టులు కలిసి మెలిసి ఉండే కార్యక్రమాలు కొనసాగించాలని జర్నలిస్టులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించనైనది నైతిక విలువలు పాటిస్తూ జర్నలిస్టులు వృత్తి ధర్మం నిర్వహించాలని కోరనైనది. కొంతమంది విలేకరులపై తప్పుడు కేసులు నమోదు చేసినట్లు మా దృష్టికి వచ్చింది దీనిని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఖండిస్తూ తీర్మానం చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ని కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుల జయంత్ కుమార్, ఆడెపు మహేందర్, బొడ్డు పరుశరాములు, సీనియర్ జర్నలిస్టులు కరుణాల భద్రాచలం, టివి నారాయణ, ఊరడి మల్లికార్జున్, రాచ లక్ష్మణ్, కాయితి బాలు, కాంబోజ ముత్యం, మునిందర్ రెడ్డి, కాశీనాథ్, మేడి కిషన్, ప్రసాద్ రెడ్డి, సల్మాన్ , కృష్ణ, నవీన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103